ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 30 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 53
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## విదేశీ మారకం నిల్వల్లో పతనం

భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో మరోమారు తగ్గుదల చోటు చేసుకుంది. జూన్ 20తో ముగిసిన వారంలో 1.02 బిలియన్ డాలర్లు తగ్గి 697.93 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారం నమోదైన 698.95 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని పేర్కొంది. ఈ తగ్గుదల విదేశీ కరెన్సీ ఆస్తుల (ఎఫ్‌సిఎ), బంగారం నిల్వలలో మార్పుల కారణంగా చోటు చేసుకుందని ఆర్బీఐ నివేదిక వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు 0.89 బిలియన్లు తగ్గి 618.22 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో స్వల్ప హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## ప్రయాణానికి 8 గంటల ముందే రిజర్వేషన్ చార్ట్


- ప్రస్తుతం 4 గంటల ముందు రిజర్వేషన్ చార్ట్
- రైల్వే శాఖ నిర్ణయం
- టికెట్ బుకింగ్ వ్యవస్థలో చేపట్టాల్సిన సంస్కరణపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల సమీక్ష



## దేశమంతటా రుతుపవనాలు

- గల్లంతైన వారి కోసం ఎన్‌డీఆర్ఎఫ్ గాలింపు దృశ్యం
- ఈసారి ముందుగానే విస్తరించాయి: ఐఎండీ

# కాంగ్రెస్‌కు ఏటీఎం



- రేవంత్ సర్కార్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజం
- బీఆర్ఎస్ ప్రభుత్వానికి మించి అవినీతికి పాల్పడుతోంది
- ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు వచ్చాయి
- బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలి
- ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్‌బాబా పిచ్చి ప్రశ్నలు వేస్తున్నారు
- పదేళ్లలో పాకిస్తాన్‌కు భారత్ తడాఖా ఏంటో చూపించాం
- మావోయిస్టులు వెంటనే హత్యాకాండను విడిచి లొంగిపోవాలి
- బోర్డు ఏర్పాటుతో పసుపు రైతులకు ఎన్నో ప్రయోజనాలన్న అమిత్‌షా

**సూర్య నిజామాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఢిల్లీలో కాంగ్రెస్ నాయకత్వానికి ఏటీఎంలా మారిందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు వచ్చాయని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కాళేశ్వరం, స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సింగరేణి నియామకాల వంటి వాటి ద్వారా రాష్ట్రాన్ని భారీగా లూటీ చేసి, ఏటీఎంలా మార్చి దోచేసుకుందని ఆరోపించారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎంపీ అర్వింద్, బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిలతో కలిసి అమిత్‌షా ప్రారంభించారు. పసుపు రైతులతో మాట్లాడారు. పసుపు బోర్డు - మిగతా2లో



## ఎమర్జెన్సీ పోరాట యోధుల్ని సదా స్మరించుకోవాలి

- 123వ 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ
- దేశంలో 95 కోట్ల మందికి సామాజిక రక్షణ
- యోగా దినోత్సవం ఎంతోమందికి స్ఫూర్తినిస్తుంది
- తెలంగాణలో 3వేల మంది దివ్యాంగులు ఒకేచోట యోగాలో భాగస్వాములు అయ్యారు



# ఎన్నిక ఏకగ్రీవమే!



- కమల దళపతిగా ఈటల, రాంచందర్‌రావులలో ఒకరికి అవకాశం
- బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్ యెండల లక్ష్మీనారాయణ ఎన్నిక ప్రకటన విడుదల
- అధ్యక్ష స్థానానికి పోటీ చేయాలనుకునేవారు నామినేషన్లు దాఖలు చేయాలి
- జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక

**సూర్య హైదరాబాద్**

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్ యెండల లక్ష్మీనారాయణ ఎన్నిక ప్రకటన విడుదల చేశారు. అధ్యక్ష స్థానానికి పోటీ చేయాలనుకునేవారు సోమవారం నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. ఈ మేరకు పార్టీ పెద్దలు ఎన్నిక ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో 119 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, 38 జిల్లా శాఖల అధ్యక్షులు, 17 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సమీపంలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, సంస్థాగత ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తివారి తదితరులు పార్టీ రాష్ట్ర నాయ కత్వానికి దిశానిర్దేశం చేశారు. అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే.. - మిగతా2లో



## పైసా ఆదాయం పెరగలే!

- వరుసగా రెండో నెలలోనూ రూ.16 వేల కోట్ల రాబడే
- ఏప్రిల్, మే నెలల్లో కలిపి వచ్చింది రూ.33 వేల కోట్లే
- అందులోనూ అప్పులు దాదాపు రూ.10 వేల కోట్లు
- ఖర్చులో మాత్రం పెరుగుదల.. ప్రభుత్వ నివేదికలో వెల్లడి

వివరాలు 2లో..

# పదోన్నతుల్లో పంచాయితీ


- 2 వేల మందికిపైగా టీచర్ల ప్రమోషన్లకు ఫైల్ రెడీ
- 2, 3 రోజుల్లో ఉత్తర్వులకు అవకాశం
- అభ్యంతరం వ్యక్తం చేస్తున్న 2023 జీహెచ్‌ఎంలు..
- తొలుత బదిలీలు చేపట్టి తమకూ చాన్స్ ఇవ్వాలని డిమాండ్
- కోర్టుకెళ్లే యోచనలో ఉపాధ్యాయ సంఘాలు

**సూర్య హైదరాబాద్**

ఉపాధ్యాయుల పదోన్నతులకు రంగం సిద్ధమైంది. పదవీ విరమణ పొందిన, మరణించిన వారి వల్ల ఏర్పడిన ఖాళీలన్నీ భర్తీ కానున్నాయి. పాఠశాల విద్య డైరెక్టరేట్ కార్యాలయం దీనికి సంబంధించిన ప్రతిపాదనలను గత వారం ప్రభుత్వానికి పంపింది. రెండు, మూడురోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడే వీలుంది. స్కూల్ అసిస్టెంట్ల (ఎస్ఏ) నుంచి గెజిటెడ్ హెచ్ఎం (జీహెచ్ఎం)లుగా పదోన్నతులు పొందుతున్న వాళ్ళు దాదాపు 700 మంది వరకూ ఉన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్‌జీటీ) స్థాయి నుంచి ఎస్ఏగా పదోన్నతి పొందుతున్న వాళ్ళు 1,500 వరకూ ఉంటారు. హైదరా బాద్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం - మిగతా2లో

# దక్షిణ 'రింగు'.. కేంద్రానిదా, రాష్ట్రానిదా?

- కేంద్ర ప్రభుత్వ విజన్-2047 జాబితాలో చోటు
- అలైన్‌మెంట్ కూడా సిద్ధం..
- ఇప్పుడు వేరే అలైన్‌మెంట్‌ను సొంతంగా రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వం
- సమాచారం లేదని, తమ అనుమతి కూడా లేదంటున్న ఎన్‌హెచ్ఏఐ
- రాష్ట్ర ప్రభుత్వ తీరుతో గందరగోళం






## డిసెంబరు 31లోగా సరిహద్దుల నిర్ణయ ప్రక్రియ

- జనాభా లెక్కల కోసం సిద్ధం చేయండి
- రాష్ట్రాలకు సెన్సస్ కమిషనర్ లేఖ
- జన గణనను 2026 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తామని వెల్లడి

# కాంగ్రెస్‌కు ఏటీఎం

-మొదటిపేజీ తరువాయి

లోగోను ఆవిష్కరించారు. రైతు మహా సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

**అధికారం మారినా అవినీతి మారలేదు**

'రాష్ట్రంలో అధికారం మారినప్పటికీ అవినీతి మారలేదు. బీఆర్ఎస్ చేసిన అవినీతిపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేసులు నమోదు చేయడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి మించి అవినీతికి పాల్పడుతోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలి. ఆపరేషన్ సిందూర్‌కు ఆధారాలు చూపించాలంటూ రాహుల్‌బాబా ఏవేవో పిచ్చి ప్రశ్నలు వేస్తున్నాడు. మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో పాకిస్తాన్‌కు భారత్ తడాఖా ఏంటో చూపించింది. పదేళ్లలో మూడుసార్లు ఆ దేశంపై దాడి చేసింది. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ చేశాం. యూరి, పుల్వామా, పహల్‌గామ్ దాడులకు ధీటైన బదులు ఇచ్చాం. ఆపరేషరీన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ గడ్డపైకి వెళ్లి దాడి చేశాం. అక్కడి ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. కీలక టెర్రరిస్టులను మట్టుబెట్టింది. కానీ గతంలో కాంగ్రెస్ సర్కార్.. పాకిస్తాన్ విషయంలో మెతక వైఖరి అవలంబించింది..' అని అమిత్‌షా విమర్శించారు.

**2026 మార్చిలోగా నక్సల్స్ ఏరివేత**

'దేశ భద్రతను మోదీ ప్రభుత్వం పటిష్టం చేస్తోంది. దేశంలో అశాంతికి కారణమైన నక్సల్స్ ఏరివేతకు అపరేషన్ కగార్ చేపట్టాం. (ఆపరేషన్ కగార్ చేయాలా.. వద్దా అని సభికులను ప్రశ్నించారు) దశాబ్దాలుగా నక్సల్స్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. లొంగిపోవాలని గతంలోనే హెచ్చరించినా లొంగిపోలేదు. అందుకే కగార్ చేపట్టాం. 2026 మార్చిలోగా దేశంలో నక్సల్స్ లేకుండా చేసి ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. మావోయిస్టులు వెంటనే హత్యాకాండను విడిచి లొంగిపోవాలి..' అని కేంద్ర హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

**పసుపు పంటకు రాజధానిగా ఇందూరు**

'తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీ మేరకు మోదీ ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. భారతీయ సంప్రదాయాల్లో, ఔషధాల తయారీలో వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోంది. అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్‌లో



పసుపు బోర్డును నెలకొల్పారు. ఇప్పుడు నిజామాబాద్ పసుపు పంటకు రాజధాని నగరంగా మారింది. నిజామాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తుంది. అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ రైతులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా లాభాలు సమకూరడం లేదు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటుతో పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల్లో క్వింటాలుకు అదనంగా కనీసం రూ.7 వేల వరకు ఎక్కువ ధర దక్కుతుంది. ఎగుమతులు భారీగా పెరిగితే ధర కూడా భారీగా పెరిగిపోతుంది. పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, ఎగుమతుల వరకు దళారుల ప్రమేయం లేకుండా చేయడం జరుగుతుంది. 2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక బిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్, ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను నెలకొల్పుతోంది..' అని అమిత్‌షా వెల్లడించారు.

**స్థానిక రైతుల పోరాటం ఫలించింది: తుమ్మల**

తెలంగాణ పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. బోర్డు ఏర్పాటుతో ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయిందని అన్నారు. బోర్డు ద్వారా అధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ, సరికొత్త పరిశోధనలు, మెరుగైన మార్కెటింగ్, ఎగుమతుల వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన చేస్తోందని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేశామని చెప్పారు. బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. పసుపు బోర్డును ఏర్పాటు చేసినందుకు ప్రధాని మోదీకి, అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బోర్డు కార్యదర్శి భవానిశ్రీ, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య, కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నిక ఏకగ్రీవమే!

-మొదటిపేజీ తరువాయి



అందరి సమ్మతితో ఎన్నిక జరిపే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే సోమవారం నాటి నామినేషన్ల ప్రక్రియలో అందరి సమ్మతితో ఒక అభ్యర్థి మాత్రమే నామినేషన్ దాఖలు చేసేలా క్షేత్రస్థాయి నాయకత్వంతో సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. నామినేషన్ వేసిన కొన్ని గంటల వ్యవధిలోనే నామినేషన్ పరిశీలన నిర్వహిస్తారు. ఒకరికంటే ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ వేస్తే... విత్‌డ్రాకు కూడా అవకాశం ఉంటుంది.

ఈ ప్రక్రియంతా నామమాత్రమేనని పార్టీ నేతలు అంటున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే పలువురు ఢిల్లీ పెద్దలను కలిసి అవకాశం కల్పించాలంటూ ఎవరికి వారు ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం క్షేత్రస్థాయి నాయకత్వంతో సమాలోచనలు చేసి అభిప్రాయాలను సైతం స్వీకరించినట్టు తెలిసింది. అధ్యక్ష ఎన్నిక రిటర్నింగ్ అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే వ్యవహరిస్తారు.

**నామినేషన్ల స్వీకరణ రాష్ట్ర కార్యాలయంలోనే**

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు సోమవారం నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అదేరోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు పరిశీలన, ఉపసంహరణకు అవకాశం కల్పించారు. జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక, ప్రకటన ఉంటుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పోటీలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నాయి. ఈసారి అధ్యక్ష స్థానాన్ని బీసీకే ఇస్తారనే ప్రచారం పార్టీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ క్రమంలో ఈటల బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయనకు అవకాశం ఎక్కువగా ఉంటుందనే ప్రచారముంది.

## పదోన్నతుల్లో పంచాయితీ

-మొదటిపేజీ తరువాయి

750 వరకూ జీహెచ్‌ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే ఈ ప్రక్రియ సవ్యంగా జరుగుతుందా? అనే సందేహాలు విద్యాశాఖను వెంటాడుతున్నాయి.

**జీహెచ్‌ఎంల నుంచి అభ్యంతరాలు**

ముందుగా బదిలీలు చేపట్టకుండా, పదోన్నతులు కల్పించనుండటంపై జీహెచ్‌ఎంలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రక్రియపై న్యాయ పోరాటానికి కొన్ని సంఘాలు సిద్ధమవుతున్నాయి. చాలా ఏళ్ల తర్వాత 2023లో ప్రమోషన్లు ఇచ్చారు. ఈ క్రమంలో 994 మంది స్కూల్ అసిస్టెంట్లు ప్రమోషన్లు పొందారు. మల్టీజోన్ పదోన్నతి కావడంతో వీరంతా సొంత జిల్లాల నుంచి రాష్ట్రంలోని సుదూర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. అన్ని ప్రాంతాల వాళ్లూ 100 నుంచి 500 కిలోమీటర్ల దూరంలో పనిచేయాల్సి వస్తోంది. కాగా జీహెచ్‌ఎం బదిలీ కోరుకోవాలంటే పనిచేస్తున్న స్కూల్‌లో కనీసం రెండేళ్ళ సర్వీస్ పూర్తిచేసి ఉండాలి. గరిష్టంగా 5 ఏళ్ళు నిండితే ప్రభుత్వమే బదిలీ చేయడానికి హక్కు ఉంటుంది. ఇక్కడే అసలు సమస్య వచ్చింది. పదోన్నతుల ద్వారా 2023లో దూర ప్రాంతాలకు వెళ్ళిన టీచర్లకు ఇంకా రెండు నెలలు పూర్తయితేనే బదిలీకి దరఖాస్తు చేసుకునే అర్హత వస్తుంది. ఈ నేపథ్యంలోనే పదోన్నతులపై జీహెచ్‌ఎంలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**కోర్టుకెళ్ళే యోచనలో హెచ్‌ఎంలు**

ప్రభుత్వ నిర్ణయం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని జీహెచ్‌ఎంలు అంటున్నారు. ఇప్పుడు తమకు బదిలీ అవకాశం ఇవ్వకపోతే కొత్తగా పదోన్నతులు పొందేవారు జీహెచ్‌ఎం పోస్టుల్లో భర్తీ అవుతారని, అప్పుడు తాము సొంత జిల్లాలకు రాకుండా దూర ప్రాంతాల్లోనే రిటైర్ అవ్వాల్సి వస్తుందని చెబుతున్నారు. 2023లో ప్రమోషన్లు ఇచ్చేనాటికే 90 శాతం హెచ్‌ఎంలు రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్నారని, వయోభారంతో ఉన్న వాళ్ళు దూర ప్రాంతాల్లో ఎలా పనిచేస్తారని ప్రశ్నిస్తున్నారు. చాలామంది దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని, కుటుంబాలు సొంత జిల్లాల్లో ఉండగా, తాము పనిచేసే ప్రాంతాల్లో ఒంటరిగా ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో అర్థం చేసుకుంటుందని భావించామని, కానీ ఈ ప్రయత్నాలు ఫలించలేదని, దీంతో కోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేస్తున్నారు.

## పైసా ఆదాయం పెరగలే!

హైదరాబాద్

కొత్త ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ఖజానాకు అంతగా కలిసిరావడం లేదు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో వరుసగా రెండో నెలలో కూడా ఆదాయ పరిస్థితిలో మార్పు రాలేదు. రాష్ట్ర సొంత పన్నులు, కేంద్రం ఇచ్చే నిధులు, అప్పులు, పన్నేతర ఆదాయాలు.. అన్నీ కలిపి ఏప్రిల్ నెల తరహాలోనే మే నెలలోనూ రూ.16 వేల కోట్లు మాత్రమే సమకూరాయి. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)కు రాష్ట్ర ప్రభుత్వం మే–2025 నాటికి రాష్ట్ర రాబడులు, వ్యయాలపై ఇచ్చిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం ఏప్రిల్ నెలలో మొత్తం రూ.16,473.99 కోట్లు ఖజానాకు సమకూరగా, మే నెలలో రూ.16,349.46 కోట్లు వచ్చాయి. మొత్తం కలిపి రెండు నెలల్లో రాబడులు రూ. 32,823.45 కోట్లు కాగా, వ్యయం 31,740.08 కోట్లుగా నమోదైంది. అయితే, ఇందులో అప్పులే రూ.10 వేల కోట్ల వరకు ఉండగా, గత ఏడాదితో పోలిస్తే పన్ను ఆదాయం తగ్గింది.

కేంద్రం నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రాకపోవడం వల్ల కూడా ఖజానా కళ తప్పిందని ఆర్థిక శాఖ వర్గాలంటున్నాయి. పన్నేతర ఆదాయం ఆశించిన మేర రాకపోవడం, కేంద్ర పన్నుల వాటాలో కూడా పెద్దగా మార్పు లేకపోవడంతో వరుసగా రెండో నెలలో కూడా రాష్ట్ర ప్రభుత్వ అంచనాలకు, రాబడులకు మధ్య వ్యత్యాసం రూ.9 వేల కోట్లు కొనసాగుతుండడం గమనార్హం.

# దక్షిణ 'రింగు'.. కేంద్రానిదా, రాష్ట్రానిదా?

హైదరాబాద్

రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగాన్ని ఎన్‌హెచ్‌ఏఐ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దక్షిణ భాగం కూడా అధికారికంగా ఎన్‌హెచ్‌ఏఐ పరిధిలోనే ఉంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విజన్%–%2047 జాబితాలో అది కొనసాగుతోంది. సాధారణంగా ఎన్‌హెచ్‌ఏఐ చేపట్టే ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని ప్రక్రియలు ఆ విభాగమే పర్యవేక్షిస్తుంది. వాటిల్లో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం ఉండదు. అందుకే, దక్షిణ భాగానికి సంబంధించి ఢిల్లీ సంస్థ రూపొందించిన మూడు అలైన్‌మెంట్లలో ఒకదాన్ని ఎంపిక చేయగా, తుది ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంది. ఇప్పటికీ, ఢిల్లీ సంస్థతో ఎన్‌హెచ్‌ఏఐ ఒప్పందం కొనసాగుతోంది. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా మరో కన్సల్టెన్సీతో అలైన్‌మెంట్‌ను రూపొందింపజేసి ఆమోదం కూడా తెలపడం చర్చనీయాంశంగా మారింది.

**కేంద్రమే కొనసాగించాలంటూ లేఖ**

ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ.21 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనాలున్నాయి. ఉన్న నిధులల్లో సింహభాగం రాష్ట్ర ప్రభుత్వ పథకాలకే కేటాయించాల్సి వస్తోంది. ఇలాంటి తరుణంలో దక్షిణ రింగును సొంతంగా చేపట్టడం అసాధారణ విషయమే. అందుకే దక్షిణ రింగును కూడా కేంద్రమే కొనసాగించాలని లేఖ రాసింది. ఇదే సమయంలో ఎన్‌హెచ్‌ఏఐ ఆధీనంలోని ఆ ప్రాజెక్టుకు తాను సొంతంగా అలైన్‌మెంట్, డీపీఆర్ తయారీ చేయటం ఇప్పుడు గందరగోళంగా మారింది. దీంతో అసలు ఈ ప్రాజెక్టు కేంద్రం పరిధిలో ఉందా, రాష్ట్రం పరిధిలో ఉందా అన్న సందిగ్ధత నెలకొంది.

**రాష్ట్రప్రభుత్వ ఉద్దేశమేంటో మాకు తెలియదు: ఎన్‌హెచ్‌ఏఐ**

'దక్షిణ రింగుకు రాష్ట్ర ప్రభుత్వంఅలైన్‌మెంట్ చేసుకోవటం, డీపీఆర్ తయారు చేస్తుండటం ఎందుకో మాకు తెలియదు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా మాకు ఎలాంటి కమ్యూనికేషన్ లేదు. ప్రాజెక్టు నిర్వహణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏం ఆలోచిస్తోందో మాకు తెలియదు'అని ఎన్‌హెచ్‌ఏఐ ఉన్నతాధికారి ఒకరు 'సాక్షి'తో చెప్పారు.

**జాప్యం జరుగుతోందని మేం చేస్తున్నాం: రాష్ట్ర ప్రభుత్వ అదీనంలోని ఎన్‌హెచ్**

'దక్షిణ రింగు విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో భూముల ధరలు పెరిగి భూసేకరణ భారం పెరుగుతుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అలైన్‌మెంట్‌ను రూపొందించుకుంటోంది. డీపీఆర్ కూడా తయారు చేస్తోంది. ఇదంతా ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనలననుసరించే జరుగుతున్నాయి. ప్రాజెక్టు విషయంలో తదుపరి నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి'అని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్‌హెచ్ విభాగం ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

**ఆ అలైన్‌మెంట్ ప్రకారం పనులు చేపట్టమని కోరే అవకాశం**

ఉత్తర%–%దక్షిణ రింగులను తనే చేపట్టేందుకు గతంలోనే కసరత్తు ప్రారంభించిన ఎన్‌హెచ్‌ఏఐ దాన్ని కొనసాగిస్తోంది. అయితే, ప్రాధాన్యతాక్రమంలో ఉత్తర రింగుకు ముందు ఓకే చెప్పింది. ట్రాఫిక్ రద్దీ దక్షిణ రింగుపై అంతగా ఉండదని భావిస్తూ దాన్ని తదుపరి చేపట్టేందుకు తాత్కాలికంగా పెండింగ్‌లో పెట్టింది. అప్పట్లో ఎన్‌హెచ్‌ఏఐ రూపొందించిన అలైన్‌మెంట్‌తో విభేదిస్తున్న రాష్ట్రప్రభుత్వం, తాను కోరుకుంటున్నట్టు ఫ్యూచర్ సిటీకి అనుసంధానమయ్యేలా కొత్త అలైన్‌మెంట్‌ను తానే రూపొందించి, దాని ప్రకారం రోడ్డును నిర్మించాలని కేంద్రాన్ని కోరబోతున్నట్టు తెలిసింది. దీనికి కేంద్రం ఓకే చెబుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# ఏజెన్సీ నుంచి లండన్ దాకా..

**బిస్కెట్లు తయారు చేస్తున్న గిరిజన మహిళ**

**స్వయం ఉపాధితో భద్రాచలం గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధి**

**శానిటరీ ప్యాడ్‌లు, ఆర్గానిక్ మిల్లెట్స్ బిస్కెట్ల తయారీ**

భద్రాచలం

కరోనా కష్టాలు, ఆర్థిక ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొన్న గిరిజన మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతమయ్యారు. ఏజెన్సీ నుంచి ప్రారంభమైన వీరి వ్యాపారం లండన్ వరకూ విస్తరించింది. ప్రధాని మోదీ 'మన్‌కీబాత్'లో భద్రాచలం గిరిజన మహిళల అభివృద్ధి గురించి ప్రస్తావించారు.

**ఏడేళ్ల క్రితం ప్రారంభం..**

భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో స్వయం శిక్షణ కింద ఏడేళ్ల క్రితం ఓ ప్రత్యేక ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. గిరిజన మహిళ ఊకే వెంకటలక్ష్మి మరో ఏడుగురితో కలిసి శిక్షణ తీసుకుంది. అనంతరం రూ.5 లక్షల పెట్టుబడితో శానిటరీ నాప్‌కిన్ తయారీని 'భద్రాద్రి శ్రీరామ్ జేఎల్ గ్రూప్'అనే సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌తో ప్రారంభించారు. ఐటీడీఏ ప్రాంగణంలోని ఓ భవనాన్ని అధికారులు వీరికి కేటాయించారు. మిషనరీతో తయారీ ప్రారంభించిన కొద్ది కాలంలోనే కరోనా వచ్చింది. దీంతో వ్యాపారం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మళ్లీ కోవిడ్ కాలం పూర్తయ్యాక మొక్కవోని ధైర్యంతో శానిటరీ ప్యాడ్‌ల తయారీ ప్రారంభించారు. ఐటీడీఏ సహకారం తోడవడంతో ప్యాడ్‌లను గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, కళాశాలల్లో బాలికలకు సరఫరా చేశారు. నాడు నెలకు 100 ప్యాడ్‌లతో ప్రారంభం కాగా, ప్రస్తుతం 40 వేలకు చేరింది.

**ఆర్గానిక్ మిల్లెట్ బిస్కెట్ల తయారీతో...**

వెంకటలక్ష్మి మదిలో మరో ఆలోచన ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ దినుసులతో ఆర్గానిక్ మిల్లెట్ బిస్కెట్ల తయారీని ప్రారంభించాలనుకుంది. మరో ముగ్గురు సభ్యులతో కలిసి అప్పటి ఐటీడీఏ పీఓ గౌతమ్ పొట్రు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తగిన శిక్షణతో పాటు బ్యాంకు లోన్ కూడా ఇప్పించారు. ఇలా 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్'పేరిట బిస్కెట్ల తయారీని ప్రారంభించారు. కొర్రలు, రాగులు, జొన్న, సామలతో రకరకాల బిస్కెట్లను తయారు చేసి అమ్మకం ప్రారంభించారు. మైదా, పంచదార లేకుండా పూర్తిగా ఆర్గానిక్‌తో తయారు చేయడం వీరి ప్రత్యేకత.



బెల్లం, నెయ్యి, బటర్‌తో తయారు చేసిన బిస్కెట్లు అనతికాలంలో అందరికీ నచ్చాయి.

# ఎమర్జెన్సీ పోరాట యోధుల్ని సదా స్మరించుకోవాలి

దిల్లీ

దేశంలో ఎమర్జెన్సీ విధించినవారు రాజ్యాంగాన్ని హత్య చేసి, న్యాయవిభాగాన్ని కీలుబొమ్మగా మార్చుకోవాలని అనుకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. నాటి నిర్బంధంపై పోరాడిన యోధులను కచ్చితంగా స్మరించుకోవాలని, అది రాజ్యాంగాన్ని కాపాడుకోడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తవడాన్ని ఆదివారం నాటి 123వ 'మన్‌కీ బాత్'లో ప్రధాని ప్రస్తావించారు. ఎమర్జెన్సీపై గళమెత్తిన మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్‌రామ్‌ల ఆడియో ప్రసంగాలను కాసేపు వినిపించారు. భారత జనాభాలో దాదాపు 95 కోట్లమంది (64 శాతం) ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని మోదీ చెప్పారు. 2015 నాటికి సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్లమందికి అందేవని గుర్తు చేశారు. ఇటీవల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యావత్ ప్రపంచం జరుపుకొందని, అందరి జీవితాల్లో యోగా



భాగమవుతోందని హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు అభినందనలు తెలిపిన ప్రధాని.. భారతదేశం కొత్త చరిత్రను లిఖించిందన్నారు.

**యోగా దినోత్సవం ఎంతోమందికి స్ఫూర్తినిస్తుంది**

ఈ ఏడాది అద్భుతంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం.. యోగాను తమ జీవితంలో అంతర్భాగంగా మార్చుకొనేలా మరింత మందికి కచ్చితంగా స్ఫూర్తినిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా చేసిన ప్రసంగంలో విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు. "ఈ సారి కూడా జూన్ 21న దేశంతోపాటు, ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాలుపంచుకున్నారు. విశాఖపట్నంలో సముద్రం ఒడ్డున 3 లక్షల మంది ప్రజలు ఒకేసారి యోగా చేశారు. విశాఖపట్నం నుంచే మరో అద్భుతమైన దృశ్యం మనముందు కనిపించింది. తెలంగాణలో 3వేల మంది దివ్యాంగులు ఒకేచోట యోగాలో భాగస్వాములు అయ్యారు. సశక్తీకరణకు యోగా ఎలా మాధ్యమంగా మారిందన్న విషయాన్ని వారు ఆచరణలో చూపించారు. యోగాను తమ జీవితంలో అంతర్భాగంగా మార్చుకొనేలా మరింతమందికి కచ్చితంగా స్ఫూర్తినిస్తుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# సౌర విద్యుత్‌పై కొరవడిన ఆసక్తి

హనుమకొండ

సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై రైతుల్లో ఆసక్తి తగ్గింది. ఇందుకు.. వచ్చిన దరఖాస్తులు, చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లే నిదర్శనం. వేలల్లో దరఖాస్తులు రాగా, వందలో మాత్రమే పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు జరగడాన్ని బట్టి.. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై రైతుల్లో ఉత్సాహం సన్నగిల్లిందని అర్థమవుతోంది. భారీ పెట్టుబడి.. గిట్టుబాటు కాని ధర.. 12 ఏళ్ల వరకు రైతుకు ప్రయోజనం లేకపోవడం.. ఈఎంఐలు చెల్లించడం ఇబ్బంది కావచ్చన్న ఆలోచన.. రుణాలపై స్పష్టత లేకపోవడం, రైతు వాటాగా రూ.లక్షల్లో చెల్లించాల్సి ఉండడం.. ప్రతీనెల ఆదాయం నిలకడగా వస్తుందనే నమ్మకం లేకపోవడం వెరసి.. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై రైతుల్లో తీవ్ర విముఖత వ్యక్తమవుతోంది. దరఖాస్తులు చేసినప్పటి ఉత్సాహం.. ఈఎండీ చెల్లింపులో కనిపించలేదు. ఈఎండీ చెల్లించడంలో కనిపించిన శ్రద్ధ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకోవడంలో లేదు.



**లక్ష్యం ఘనం.. స్పందన గగనం..**

కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుదుత్పత్తిని పెంచేందుకు ప్లాంట్ ఏర్పాటుపై రైతులను ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఎవం ఉత్థాన్ మహాభియాన్ (పీఎం కుసుం) పథకాన్ని తీసుకొచ్చింది. ప్రధానంగా రైతులను సౌర విద్యుదుత్పత్తి వైపు ప్రోత్సహించడం దీని ఉద్దేశం. రాష్ట్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, టీజీ ఎన్పీడీసీఎల్, టీజీ ఎస్పీడీసీఎల్ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. రైతులతోపాటు మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాలు, సహకార సంఘాలు, పంచాయతీలు, నీటి వినియోగదారుల సంఘాలు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా.. సౌర విద్యుదుత్పత్తి చేసేలా ఈ పథకాన్ని రూపొందించారు. ప్రభుత్వ, దేవాలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. వీరు ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను స్థానిక డిస్కంలు ముందుగా నిర్ణయించిన టారిఫ్ ధరలకు కొనుగోలు చేస్తాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో వేయి మెగావాట్లు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా 3 వేల మెగావాట్ల ఉత్పత్తి కోసం.. రైతులతో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నదే పథకం లక్ష్యం. ఇక్కడివరకు బాగానే ఉన్నప్పటికీ.. ఈ మేరకు రైతులనుంచి స్పందన కనిపించకపోవడంతో లక్ష్యం నీరుగారేలా ఉంది.

**మందకొడిగా పథకం ప్రక్రియ..**

పథకం రూపకల్పన, ఆదాయం వచ్చే మార్గాలపై ఉన్న సందేహాలతో పీఎం కుసుం పథకం ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ వరకు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది.

**టీజీ ఎన్పీడీసీఎల్‌లో..**

టీజీ ఎన్పీడీసీఎల్‌లో 2,098 మంది రైతులు 2,788.900 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 520 మంది రైతులు 683.800 మెగావాట్లకు రూ.లక్ష చొప్పున ఈఎండీ చెల్లించారు. 439 మందికి 561.7 మెగావాట్లకు లెటర్ ఆఫ్ ఆక్సెప్టెన్సీ జారీ చేశారు. కాగా ఇప్పటివరకు 133 మంది రైతులు 161 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు మాత్రమే పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకున్నారు. దరఖాస్తులు వేలల్లో వస్తే పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ వందలో మాత్రమే చేసుకున్నారు.

**మొదటినుంచీ రైతుల అనాసక్తి..**

మొదటినుంచి సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుపై రైతులు ఆసక్తి కనబరచడం లేదు. దరఖాస్తుల స్వీకరణకు మూడుసార్లు గడువు పొడిగించారు. ఈఎండీలు చెల్లించడానికి రెండుసార్లు గడువు విధించారు. అయినా దరఖాస్తులు వచ్చిన మేరకు.. ఈఎండీలు చెల్లించడానికి రైతులు ముందుకు రాలేదు. ఈఎండీలు చెల్లించిన మేరకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకునేందుకు రైతులు ముఖం చాటేస్తున్నారు. ఒక మెగావాట్ సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్‌కు రూ.3 కోట్లు ఖర్చవుతుంది.

ఇందులో రైతులు తమ వాటాగా 25 శాతం భరిస్తే, బ్యాంకుల ద్వారా 75 శాతం రుణ సదుపాయాన్ని కల్పిస్తామని ప్రభుత్వం చెప్పింది. రుణ విషయంలో బ్యాంకర్లకు స్పష్టంగా చెప్పడం లేదని రైతులు తెలిపారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేంత భారీ పెట్టుబడి రైతులుగా తాము వెచ్చించలేమని చెబుతున్నారు. 25 శాతం కింద రూ.3 కోట్ల వ్యయంలో రైతు వాటాగా రూ.75 లక్షలు భరించలేమని, దీనికి తోడు తమ స్థలం నుంచి సబ్‌స్టేషన్ వరకు అయ్యే ఖర్చులు భరించలేమని, ప్రభుత్వం యూనిట్‌కు చెల్లిస్తామని చెప్పిన రూ.3.13లు ఎటూ సరిపోవన్నారు.

విద్యుదుత్పత్తి కూడా అన్ని కాలాల్లో ఒకే రకంగా ఉండకపోవచ్చని, దీంతో వచ్చిన ఆదాయంలో నిలకడ లోపిస్తుందని, దీంతో నెలవారీ వాయిదాలు చెల్లించడంలో ఇబ్బందులు ఎదురుకావచ్చని భావిస్తున్నారు. పన్నెండేళ్ల వరకు రుణ వాయిదాలు చెల్లించాల్సి రావడంతో.. అప్పటి వరకు రైతుకు ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదని వాపోతున్నారు. పన్నెండేళ్ల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయోనని, అదే విధంగా 25 ఏళ్ల వరకు యూనిట్‌కు రూ.3.13 మాత్రమే చెల్లించడం ఏ మాత్రం గిట్టుబాటు కాదంటున్నారు. రాయితీ లేకపోవడంతో తమపై దారుణమైన భారం పడుతుందని రైతులు చెబుతున్నారు. దీంతో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావడం లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

**టీజీ ఎస్పీడీసీఎల్‌లో..**

టీజీ ఎస్పీడీసీఎల్‌లో 2265 మంది రైతులు 3,369.500 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 682 మంది రైతులు 1035.5 మెగావాట్ల విద్యుదుత్పత్తికి రూ.లక్ష చొప్పున ఈఎండీ చెల్లించారు. ఇందులో 560 మంది రైతులకు 850.8 లెటర్ ఆఫ్ ఆక్సెప్టెన్సీ జారీ చేశారు. కాగా ఇప్పటివరకు 163 మంది రైతులు 225 మెగావాట్ల సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు డిస్కంతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకున్నారు.

# బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ..

# బీజేపీ ఓటమే టార్గెట్‌గా..

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తుండగా.. ప్రతిపక్ష కూటమి ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని ఒవైసీ చెప్పుకొచ్చారు. ఎంపీ, ఎంఐఎం అధినేత ఒవైసీ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష మహాఘటబంధన్‌తో ఎంఐఎం కలిసి పనిచేయాలని నిర్ణయిం చింది. మహాఘటబంధన్ నాయకులతో సంప్రదింపులు జరిగాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. మా పార్టీ బీహార్ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘటబంధన్ నాయకులను సంప్రదించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం బలమైన ఉనికిని కలిగి ఉంది. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. తర్వాత వారిలో నలుగురు ఆర్జేడీలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మా పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుంది. ఒకవేళ వారు (మహాఘట్ బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే.. ప్రతీ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాపై ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఒవైసీ..'ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య. ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది. ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది.

## ప్రయాణానికి 8 గంటల ముందే రిజర్వేషన్ చార్ట్




న్యూఢిల్లీ

రైలు ప్రయాణికులకు శుభవార్త. రైలు బయలుదేరడానికి 8 గంటల ముందే రిజర్వేషన్ చార్ట్ సిద్ధం చేయాలని నిర్ణయించినట్లు రైల్వే శాఖ ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం 4 గంటల ముందు రిజర్వేషన్ చార్ట్ ప్రకటిస్తున్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం ఇకపై 8 గంటల ముందే చార్ట్ విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ప్రయాణం విషయంలో గందరగోళానికి తెరపడనుంది. రిజర్వేషన్ ఖరారు అయ్యిందో లేదో 8 గంటల ముందే తెలిసిపోతుంది కాబట్టి దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవచ్చు. ముఖ్యంగా వెయిటింగ్ లిస్టు ప్రయాణిలకు లబ్ధి చేకూరనుంది. టికెట్ బుకింగ్ వ్యవస్థలో చేపట్టాల్సిన సంస్కరణపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల సమీక్ష నిర్వహించారు. టికెటింగ్ వ్యవస్థ పూర్తి పారదర్శ కంగా, ప్రభావవంతంగా, ప్రయాణికులకు సౌలభ్యంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగానే రిజర్వేషన్ చార్ట్‌ను ప్రయాణానికి 8 గంటల ముందు ప్రకటించాలని నిర్ణయించారు. ఈ విధానాన్ని దశల వారీగా అమల్లోకి తీసుకొస్తారు.

## దేశమంతటా రుతుపవనాలు



న్యూఢిల్లీ

నైరుతీ రుతుపవనాలు ఈ సీజన్‌లో తొమ్మిది రోజులు ముందుగానే దేశమంతటా విస్తరించాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) ఆదివారం తెలిపింది. సాధారణంగా జూన్ ఒకటిన కేరళ మీదుగా దేశంలోకి ప్రవేశించే రుతుపవనాలు జూలై 8వ తేదీనాటికి దేశవ్యాప్తంగా విస్తరిస్తా యని పేర్కొంది. ఈసారి మాత్రం ముందుగానే ప్రవేశించడంతోపాటు విస్తరించాయంది. 2020లో జూన్ 26వ తేదీకల్లా దేశమంతటా రుతు పవనాల విస్తరణ పూర్తయిందని గుర్తు చేసింది. ఆదివారం దేశ రాజధాని ఢిల్లీతోపాటు రాజస్తాన్, పశ్చిమ యూపీ, హరియాణాల్లో వ్యాపించాయని వివరించింది. వచ్చే వారం రోజుల్లో దేశంలోని వాయవ్య, మధ్య, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని స్పష్టం చేసింది. అరేబియా సముద్రం, బంగాళాఖాతం మీదుగా బలమైన అల్పపీడన వ్యవస్థల మద్దతుతో, రుతుపవనాలు వేగంగా ముందుకు సాగాయని తెలిపింది..అయితే, మే 29 నుంచి జూన్ 16 వరకు దాదాపు 18 రోజుల పాటు రుతు పవనాల కదలికలో స్తబ్దత ఏర్పడిందని పేర్కొంది. జూన్-సెప్టెంబర్ మధ్య ఈసారి సాధారణానికి మించి వర్షాలు కురిసే అవకాశాలున్నాయంది.

**ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి..ఇద్దరు మృతి**

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో ఆదివారం ఉదయం కురిసిన కుంభవృష్టి నిర్మాణ కార్మికులిద్దర్ని బలి తీసుకుంది. మరో ఏడుగురు గల్లంతయ్యారు. యమునోత్రి జాతీయ రహదారి పక్కన ఓ హోటల్ నిర్మాణం పక్కనే కార్మికులు తాత్కాలిక నివాసాల్లో ఉంటున్నారు. భారీ వర్షంతో కొండచరియలు విరిగి ఈ నివాసాలపై పడ్డాయి. ఈ ఘటనలో ఘటనలో ఇద్దరు చనిపోయారు. గల్లంతైన వారి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టాయి. హైవే దెబ్బతినడంతో ఛార్ ధామ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ కుంభవృష్టి కారణంగా సిమ్లా-కల్కా రైలు మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. జార?ండ్‌లోని ఈస్ట్ సింగ్‌భుమ్ జిల్లాలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. పందర్‌సోలిలోని ప్రైవేటు స్కూల్ ఆవరణలోకి వరద చేరడంతో లోపల కనీసం 162 మంది విద్యార్థులు చిక్కుబడిపోయారు.

## డిసెంబరు 31లోగా సరిహద్దుల నిర్ణయ ప్రక్రియ




దిల్లీ

వచ్చే ఏడాది జరగనున్న జన గణన కోసం ఈ ఏడాది డిసెంబరు 31లోగా పాలనాపరమైన యూనిట్ల సరిహద్దుల్లో ఏవైనా మార్పులు చేర్పులుంటే పూర్తి చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. గ్రామాలు, పట్టణాలను ఏకీకృత గణన బ్లాకులుగా విభజిస్తామని, ప్రతి బ్లాక్‌కు గణకుడిని (ఎన్యూమరేటర్) నియమిస్తామని, దానివల్ల జనాభా గణనలో లోపాలు లేకుండా చేయగలమని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. నిబంధనల ప్రకారం.. జిల్లాలు, ఉప జిల్లాలు, తహసీళ్లు, తాలూకాలు, పోలీస్ స్టేషన్ల సరిహద్దులను నిర్ధారించిన 3 నెలల తర్వాతే జన గణన చేపడతారు. 2026 ఏప్రిల్ 1 నుంచి జన గణన తొలి దశ ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్రం ఈ లేఖ రాసింది. 2026 జనవరి 1 నుంచి 2027 మార్చి 31 దాకా మళ్లీ సరిహద్దుల మార్పునకు అంగీకరించబోమని స్పష్టం చేసింది. 2026 ఏప్రిల్ 1 నుంచి జన గణన తొలి విడతలో భాగంగా హౌస్‌లిస్టింగ్ ప్రారంభం కానుందని కమిషనర్ నారాయణ్ తెలిపారు.

# ఐదు గ్రామాల అంతులేని గోస

రెండు దేశాల మధ్య సరిహద్దు సమస్య గురించి ప్రజలు గోసపడితే ఆశ్చర్యపోనవసరం లేదు. అది సర్వసాధారణం. అయినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్‌కు మధ్య కొన్ని గ్రామాల విషయంలో సమస్య తలెత్తినప్పుడు రెండు దేశాలు సామరస్యం గా పరిష్కరించుకున్నాయి. కానీ, ఆంధ్రప్రదేశ్ పునర్విభజనలో భాగంగా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసిన ఐదు గ్రామాల ప్రజలు మాత్రం స్వదేశంలో పరాయివాళ్లుగా, ద్వితీయ శ్రేణి పౌరులుగా నివసిస్తున్నారు. అందరూ ఉన్నా అనాథలుగా బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. వాళ్లు సాంకేతికంగా ఆంధ్రాలో ఉన్నప్పటికీ మానసికంగా తెలంగాణలోనే ఉన్నారు. విభజనకు పూర్వం భద్రాచలంలో అంతర్భాగమైన ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలకు భద్రాచలంతో పేగుబంధం ఉన్నది. అశాస్త్రీయంగా ఏపీలో కలిపిన ఈ గ్రామాలు పోలవరం ముంపు జాబితాలో, ప్యాకేజీ జాబితాలోనూ లేవు. అశాస్త్రీయంగా ఈ గ్రామాలను విలీనం చేయడం వల్ల దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. భద్రాచలం నుంచి పర్ణశాలకు వెళ్లాలంటే ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 9 కిలోమీటర్లు ప్రయాణించాలి. దీంతో భద్రాచలం నుంచి పర్ణశాల వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే భద్రాచలం నుంచి అంబులెన్స్ రావడం లేదు. ఆంధ్రా నుంచి రావాలి. అందుకు కొన్ని గంటల సమయం పడుతుంది. జిల్లా కేంద్రమైన పాడేరుకు వెళ్లాలంటే రెండు ఘాటు రోడ్లు దాటుకుంటూ 420 కిలోమీటర్లు ప్రయాణించాలి. అత్యవసర సేవల కోసం 80 కిలోమీటర్లు ప్రయాణించి చింతూరులోని ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తున్నది. ఏదైనా సమస్య వచ్చి ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లాలంటే నియోజకవర్గ కేంద్రమైన రంపచోడవరానికి 150 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తున్నది. మన రాజ్యాంగ పీఠికలో మనది ప్రజాస్వామ్య దేశమని ఉంటుంది. కానీ, ఆ గ్రామాల్లో ప్రజాస్వామ్యం లేదు, పాలన అసలే లేదు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఈ గ్రామాల్లో ప్రచారం చేయరు. ఈ గ్రామాల్లో ఓ ట్లు అడగటానికి రారు. ఒకవేళ రావాలనుకున్నా హెలికాప్టర్ తప్ప, వేరే మార్గం లేదు. ఈ గ్రామా ల ప్రజలు నాయకులకు సమస్యలు విన్నవించుకునే పరిస్థితి ఉండదు. ఒకవేళ ఎంపీని కలవాలంటే 2 రోజులు ప్రయాణం చేయాల్సిందే. ఇదే కాక ఈ సాంకేతిక సమస్య వల్ల భద్రాచలం అభివృద్ధి సైతం కుంటుపడుతున్నది. భద్రాచలంకు ఒకవైపు గోదావరి మూడు వైపులా ఆంధ్ర ఉండటం వల్ల పట్టణంలో డంపింగ్ యార్డుకు జాగ లేక గత పదకొండేండ్లుగా గోదావరి నదిలోనే చెత్త వేస్తున్నారు. దీంతో గోదావరితోపాటు భద్రాచలం పట్టణంలోని కొన్ని కాలనీలు కాలుష్యమయం అవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఈ గ్రామాల విద్యార్థుల చదువులు భద్రాచలంలోనే కొనసాగాయి. అనాలోచితంగా తీసుకున్న



విలీన నిర్ణయం మూలంగా ఇప్పుడు ఆ విద్యార్థులు స్థానికేతరులు అవుతున్నారు. పుట్టి పెరిగిన ఊరిలో సైతం సాంకేతికంగా స్థానికేతరులు అవ్వడంతో ఎటుకాని పక్షులు అవుతున్నారు. ఆంధ్రాలో ఈ గ్రామాల ప్రజలను పరాయివాళ్లుగా చూస్తున్నారు. స్వరాష్ట్రంలో సాంకేతికంగా వెలివేయబడి 11 ఏండ్లుగా నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ ఐదు గ్రామాల ప్రజలే కాదు, భద్రాచలం రామయ్య ఆల యం కూడా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. రామయ్య 14 ఏండ్ల వనవాసం తర్వాత పట్టాభిషిక్తుడయ్యాడు. కానీ, 11 ఏండ్లుగా ఆ ఐదు గ్రామాల ప్రజలు వనవాసమేగుతున్నారు. గొల్లకొండ నవాబు అబుల్ హసన్ కుతుబ్ షాను ఎదిరించి ఆనాడు భక్తరామదాసు ఆలయాన్ని నిర్మించి సీతారాములకు ఆభరణాలు చేయించాడు. మాన్యం భూములు, ఆస్తులు సైతం నెలకొల్పాడు. కానీ, నేడు ఆ ఆస్తులను శ్రీరాముడి భద్రాచల ఆలయం అనుభవించలేని దుస్థితి దాపురించింది. కనుల పండువగా బాల రాముడికి అయోధ్యలో అత్యంత భవ్యమైన రామాలయం ఏర్పాటైంది. కానీ, మన భద్రాచల శ్రీరాముడి మాన్యం మాత్రం రాముడికి దక్కడం లేదు. వనవాసంలో అత్యంత ఎక్కువ కాలం రెండున్నర ఏండ్లు మన భద్రాచలం లోనే సీతారాములు గడిపారని పురాణాలు చెప్తున్నాయి. భద్రాచలం సీతారాముల ఆలయం తెలంగాణలోనే ఉంది. కానీ, రాములవారి 917 ఎకరాల భూములు మాత్రం ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీల్లో ఒకటైన పురుషోత్తపట్నంలో ఉన్నాయి. ఆ ఐదు గ్రామ పంచాయతీలు ఏపీలో ఉండటం వల్ల భద్రాచలం ఆలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. రావణుడు సీతమ్మను ఎత్తుకెళ్తుంటే రావణున్ని ఎటపాక గ్రామంలోనే జటాయువు అడ్డుకుంది. ఉష్ణ గుండం వద్ద సీతమ్మ తల్లి స్నానమాచరించిన పవిత్ర స్థలం గుండాల గ్రామం వద్దనే ఉంది. వీటన్నింటిపై పక్క రాష్ట్రానికి అధికారాలు ఉండటం, తెలంగాణకు వాటిపై అధికారం, పట్టు లేకపోవడంతో భద్రాచల ఆలయ అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, పర్యవేక్షణ కొరవడుతున్నది. ఆలయం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నది. సీతారాములు నడియాడిన ఆ ఐదు గ్రామాల్లో ఒక్కో గ్రామంలో ఒక్కో ఆనవాలు ఉన్నది. శ్రీరాముడి ఆలయాన్ని ఒక రాష్ట్రంలో, రాముడి మాన్యం, ఆనవాళ్లు మరొక రాష్ట్రంలో పెట్టి ఆలయానికి, ఆస్తులకు సంబంధం లేకుండా చేయడం శ్రీరాముడికి ద్రోహం చేయడమే అవుతుంది. శ్రీసీతారాముల ఆనవాళ్లను, వాళ్లు నడయాడిన ప్రతీ అడుగును ఒకే రాష్ట్రంలో ఉంచితే వాటిని ఒక పర్యాటక ప్రదేశంగా మలచవచ్చు. భద్రాచలాన్ని ఒక ఆధ్యాత్మిక నగరంగా మార్చే గొప్ప అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల భద్రాచలం, సాక్షాత్తు శ్రీరాముడే నిస్సహాయతకు గురవుతున్న దౌర్భాగ్యపు పరిస్థితి ఇది. ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కళతప్పి బోసిపోయింది. ఇక్కడి ప్రజలు పదకొండేండ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయారు. ఐదు గ్రామాల్లో పర్యటించిన వ్యక్తిగా ప్రజల గోసను, ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని చూసి నేను చలించిపోయాను. ఇంతటి అమానవీయ నిర్ణయంపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష చేసి, ఆ ఐదు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలి. ఇది రాజకీయ సమస్య కాదు. పార్టీల లొల్లి కాదు. ఇదొక మానవీయ సమస్య, సామాజిక సమస్య. ఆ మేరకు, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మానవీయ కోణంలో ఆలోచించి, ప్రజాభీష్టం మేరకు ప్రధానమంత్రితో చర్చించాలి. ప్రధాని, ఏపీ ముఖ్యమంత్రి పెద్ద మనసుతో వారికి స్వాతంత్ర్యం కల్పించి ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలి.

# నాటో ఆయుధ పూజ!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గత ఏలుబడి నుంచీ నాటో కూటమిపై తెస్తున్న ఒత్తిళ్లు ఫలించాయి. గత డెబ్బయి ఆరేళ్లుగా తమ భద్రతను అమెరికాకు అప్పగించి నిష్పూచీగా ఉంటున్న ఆ దేశాలు ఎట్టకేలకు రక్షణ బడ్జెట్‌లను పెంచాలని తీర్మానించాయి. ఈ వ్యయం ఏటా పెరుగుతూ వాటి జీడీపీల్లో 5 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం ఆ దేశాల వ్యయం 2 శాతం మాత్రమే. ఇన్నాళ్లూ ట్రంప్‌ను పెద్దగా లెక్కచేయని ఆ దేశాలు బుధవారం నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించి ఆయన్ను ఆకాశానికెత్తేశాయి. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ అయితే 'డాడీ' అంటూ సంబోధించి, కేవలం ఆయన వల్లనే ఇన్నాళ్లకు వాస్తవ పరిస్థితులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రశంసించారు. 12 దేశాలతో మొదలైన నాటో కూటమి ఇప్పుడు 32 సభ్య దేశాలతో కిక్కిరిసింది. అందరికందరూ అమెరికానూ, ట్రంప్‌నూ పొగడ్తలతో ముంచెత్తారు. ఇరాన్‌కు తన స్థానమేమిటో తెలియజెప్పి ఇజ్రాయెల్%–%ఇరాన్ యుద్ధం ఆపిన శాంతిదూతగా అభివర్ణించారు. ఈ ప్రహసనమంతా గమనిస్తే – నాటో దేశాల పరాధీనత, తమ ఆత్మగౌరవం పట్ల లేశమాత్రమైనా పట్టింపు లేని నిస్సహాయత కనబడతాయి. కానీ సదస్సు పొడవునా గంభీర వదనంతో ఉండిపోయిన ట్రంప్ ప్రశంసలకు పొంగిపోయినట్టు కనబడలేదు. రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని ఒక్క మాటైనా అనలేదు. తమ వంతుగా నాటో దేశాలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకటనలో రష్యా వల్ల దీర్ఘకాలిక బెడద ఉంటుందనీ, ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందనీ ఒక వాక్యంలో ప్రస్తావించి ఊరుకున్నారు. అంతకుమించితే ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం ఉన్నట్టుంది. కూటమి తరఫున దృఢంగా నిలబడ తామని ట్రంప్ ఇచ్చిన హామీ ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే మాట. సమష్టి భద్రత కోసం రక్షణ వ్యయాన్ని జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లటం తమ ఉక్కుసంకల్పమని ఉమ్మడి ప్రకటన అభివర్ణించటం బాగానేవున్నా దాన్ని పరిపూర్తి చేయటానికి ఆ దేశాల ప్రజానీకం చాలా 'త్యాగాలు' చేయాల్సి ఉంటుంది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ అన్నట్టు పింఛన్లకూ, సంక్షేమ పథకాలకూ కత్తెరేయాలి. ఇది తమకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. ప్రశంసల ప్రవాహంలో ఆయనొక్కడిదే భిన్నస్వరం. అందుకే సాంచెజ్‌పై ట్రంప్ విరుచుకు పడ్డారు. సుంకాలతో అంతకంతా వసూలు చేస్తానని హెచ్చరించారు. అటు తర్వాత బెల్జియం, స్లోవేకియాలు సాంచెజ్‌తో గొంతు కలిపాయి. ఈ మూడు దేశాలకు మాత్రమే కాదు... నాటోలోని ఇతర దేశాలకు సైతం జీడీపీల్లో 5 శాతం లక్ష్యాన్ని చేరటం ప్రాణాంతకం. కోతలపై, పొదుపు చర్యలపై పౌరుల నిరసనలు మిన్నంటుతాయి. నాటో దేశాలు ఇంత కాలమూ




రక్షణ రంగం కన్నా వైద్య, విద్యారంగాలకే ప్రాధాన్యమిస్తు న్నాయి. ట్రంప్‌కిచ్చిన హామీ నెరవేర్చాలంటే ఇకపై పాఠశాలల కన్నా ఆయు ధాలకే అధిక వ్యయం చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో అమెరికాతోపాటు యూరప్ దేశాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. 1950 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ముమ్ముందు ఇంకా పెరుగుతాయంటున్నారు. కానీ ఈ దేశాలు రక్షణ వ్యయం పెంచటానికి పర్యావరణ పరిరక్షణ నిధులకు సైతం కోతపెట్టాల్సి వస్తుంది. అసలు రష్యా రేపో మాపో దాడికి దిగుతుందని ఊదరగొడుతున్న నాటో... ఆ భయాందో ళనలకు ప్రాతిపదికేమిటో ఇంతవరకూ చెప్పలేదు. ఇన్ని దశాబ్దాల నాటో చరిత్రలో ఒక్కసారి కూడా రష్యా పూర్వరూపమైన సోవియెట్ ఏనాడూ దండెత్తిరాలేదు. అది 1956లో హంగెరీ, 1968లో చెకొస్లోవేకియా, 1979లో అఫ్గానిస్తాన్‌లలో దురాక్రమణలకు పూనుకున్నది. నాటోలో భాగమైన పశ్చిమ యూరప్ దేశాలపైగానీ... ఆ మాటకొస్తే ఫిన్లాండ్, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వంటి తటస్థ దేశాల జోలికిగానీ పోలేదు. పైగా అప్పట్లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా ఉన్న విలీ బ్రాంట్ సోవియెట్ ఛత్రఛాయలో ఉన్న తూర్పు యూరప్ దేశాలతో సఖ్యతకు ప్రయత్నించారు. అంతేకాదు... స్వీడన్ ప్రధాని ఓలోఫ్ పామే ఆధ్వర్యంలో 1982లో ఒక కమిషన్ నియమించారు. రెండు యూరప్‌లూ విన్యాసాల సమయంలో అవతలి వారికి ముందస్తు సమాచార మీయటం, నిరంతరం సంభాషించుకుంటూ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవటం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ శాంతి యత్నాలకు మెచ్చి విలీ బ్రాంట్‌కు 1971లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి కోసం వెంపర్లాడుతున్న ట్రంప్‌కు ఈ చరిత్ర తెలిస్తే మంచిది. ఆయుధాలు పోగేస్తూ పోతే భద్రత భేషుగ్గా ఉంటుందని నాటోకు ఎవరు నూరిపోస్తున్నారో గానీ... అందువల్ల ఆయుధ బేహారులు మాత్రమే బాగుపడతారు. నిరుడు నాటో రక్షణ వ్యయం 1.47 లక్షల కోట్ల డాలర్లు. ఇందులో అమెరికా వాటా 93,500 కోట్ల డాలర్లు. మిగిలిన 53,500 కోట్ల డాలర్లు యూరప్ దేశాలది. నాటోలో సభ్యత్వం లేని ఉక్రెయిన్ తరఫున దౌత్యం నెరపి, రష్యాకు నచ్చజెబితే ఈ మాత్రం కూడా ఖర్చయ్యేది కాదు. భద్రత, రక్షణ చర్చల ద్వారా సాధ్యం తప్ప రక్షణ వ్యయం పెంచుకుంటూ పోవటం ప్రత్యామ్నాయం కాదు. వాస్తవానికి అమెరికాతో కలిసి అఫ్గాని స్తాన్, ఇరాక్ , సిరియా తదితర దేశాలపై... సొంతంగా బోస్నియా, హెర్జెగోవినా, లిబియాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది నాటోయే! సురక్షితమైన, భద్రమైన ప్రపంచాన్ని సృష్టించటం... వాతావరణ సంక్షోభాలను అధిగమించటం వర్తమాన యుగ అవసరం. అందుకు భిన్నంగా ఆయుధ పూజకు పూనుకుంటే నాటో దేశాలతోపాటు ప్రపంచమంతా నష్టపోతుంది.

# ఐక్యరాజ్యసమితి ఏం చేస్తోంది

కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఈనెలలో ఇజ్రాయెల్–ఇరాన్‌ల మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా నిలువరించే ప్రయత్నాలను ఐరాస చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి.మానవుని మనుగడ కోసం వనరులకు మరింతగా అవసరాలు తీర్చేందుకు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని గ్రహాంతరాల కు వెళ్లి మరీ ఖనిజాలు, నీటి వనరులు తదితర ప్రకృతి వనరులు కనుగొనే ప్రయత్నం చేస్తుంటే అదే పరిజ్ఞానం వినియోగించుకొని భూమండలంలో కొన్ని దేశాలు యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టి స్తూ మానవ వినాశనం కోరుకోవటం క్షమించరాని నేరంఅసలు యుద్ధం అంటేనే ఒక అనాగరిక చర్య. ఇలాంటి అనాగరిక వ్యవస్థలో వున్న కొన్ని దేశాలను యుద్ధం నివారించేందుకు మరికొన్ని మా నవ సంక్షేమ కార్యక్రమాలకు భిన్నంగా మారకుండా ఉండే లక్ష్యంతో అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) ఏర్పాటైంది. అయితే కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశా ల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్ష క పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఇజ్రాయిల్, హమాస్, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సుమారు రెండేళ్లుగా జరుగు తున్న యుద్ధంలో ఆస్తి ప్రాణ నష్టాలు దా రుణంగా సంభవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోగా ఈనెలలో ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా ఐరాస పట్టించుకు న్నట్టు కనిపించడం లేదు. పైగా రగులుతున్న రావణకాష్టంలో ఐరాసలో శాశ్వత సభ్యత్వం కలిగిన అగ్రదేశాలు మరింతగా ఆజ్యం పోస్తూ యుద్ధాన్ని ఉధృతం చేసే ప్రయత్నం చేయటం మరింత విషాదకరం. ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముఖ్య కారణం పరిశీలిస్తే అసలు విషయాలు బోధపడతాయి. ఐరాస రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 అక్టోబర్ 24న అధికారికంగా ప్రారంభమైంది. దాని చార్టర్‌ని చైనా, ఫ్రాన్స్, సోవియట్ యూనియ న్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, ఇతర దేశాలకు సంతకం చేసి, వారు ఆమోదించిన తరువాత ఉనికిలోకి వచ్చింది.ప్రస్తుతం 75 సంవత్సరాలు గడచినా తొలుత రూపొందించిన చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటం, అవసరమైన వారికి మానవతా సహాయం చెయ్యటం వంటివాటితో పాటు మానవ హక్కులు పరిరక్షించటానికి కృషి కూడా ఐరాస ఆధ్వర్యంలో పెద్దగా జరగడం లేదు. అంతర్జాతీయ చట్టాలను నిలబెట్టే దిశగా ఆశించిన మేర ఆ సంస్థ అంతగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.అంతర్జాతీయ శాంతి కి ముప్పు ఉందా లేదా దురాక్రమణ చర్య ఉందా అని నిర్ణయించడానికి ఏర్పాటైన 15 మంది సభ్యులతో కూడిన భద్రతా మండలి సభ్యులు వుంటారు. అంతర్జాతీయ శాంతి భద్రతలు కాపాడటం ఈ మండలి ముఖ్య భాద్యత. వీరంతా ఒక్కో ఓటును కూడా కలిగి ఉంటారు.వీరు ఆదేశించిన నిర్ణయాలను అన్ని సభ్యదేశాలు పాటించాల్సి వుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ భద్రతామండలి అంతర్జాతీయ శాంతిభద్రతలను పరిరక్షించటానికి లేదా పునరుద్ధరించటానికి ఆంక్షలు విధించటానికి లేకుంటే బల ప్రయోగం చేసి కాపాడే అధికారాన్ని సైతం కలిగి వుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఈ భద్రతామండలిలో సభ్యులుగా మనకు అత్యంత శత్రువైన పాకిస్థాన్‌తో సహా పన్నెండు దేశాలు వున్నాయి. అవి అల్జీరియా, చైనా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, గయాన, పనామా, రిపబ్లిక్ కొరియా, రష్యా, సియెర్రా లియోన్, స్లోవేనియా దేశాలు వున్నాయి. అక్షరమాల ప్రకారం ఒక్కొక్క నెల ఒక్కో సభ్య దేశం మండలి అధ్యక్ష పదవిని నిర్వహించటం జరుగుతుంది.అయినా, ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వ త సభ్యతం కలిగిన చైనా, ఫ్రాన్స్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్‌లు. కాగా ఈ దేశాలు అతిముఖ్య తీర్మానాలకు సంబంధించిన ఓటింగ్‌లో వీటో అధికారం కలిగి ఉన్నాయి. దాంతో ఈ ఐదు దేశాలు 'ఆడిందే అట పాడిందే పాట' అని చెప్పాలి. ఈ శాశ్వత సభ్యత్వం కలిగిన ఐదు దేశాలు రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్రదేశాలుగా ఉండి ఆ యుద్ధంలో విజేతలుగా నిలిచాయి.నాటి నుంచి ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన సైనిక దళాలను నిర్వహిస్తున్నాయి. అలాగే, ప్రపంచం లోనే 10 అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుల జాబితాలో ఈ ఐదు దేశాలు వున్నాయి. ఇంకా అనేక మౌలిక సిద్ధాంతాలతో ఏర్పాటైన ఈ ఐక్యరాజ్యసమితిలో సుమారు పదివేల మంది ఉద్యోగులు వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. అయినప్పటికీ యుద్ధం పేరుతో రగులుతున్న పలు దేశాల్లో జోక్యం చేసుకోవటానికి ఐక్యరాజ్యసమితి ముందుకు రాలేని స్థితి. కారణం ఈ ఐదు శాశ్వత సభ్యదేశాలు 'తానా అంటే తందాన అనటమే' అనే ఆరోపణలు వున్నాయి. 2019 జూన్ 13న ఐక్యరాజ్యసమితి వచ్చే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక నివేదికను సుస్థిర పరిచే అజెండాని వేగవంతం చెయ్యటానికి సంతకాలు చెయ్య టం జరిగింది. అయితే, సభ్య దేశాలు 2025 నాటికి కూడా సభ్యత్వం చెల్లింపులో జాప్యం చేసిన కారణంగా సమితి ఆర్థిక సంక్షోభంలో వుంది.వీటిలో ముఖ్య సభ్య త్వం కలిగిన యునైటెడ్ అమెరికా తరచూ కావాలని యునైటెడ్ నేషన్స్‌ని ప్రభావితం చెయ్యటానికి సభ్యత్వ చెల్లింపుల్లో ఆలస్యం చేయటంతో ఇతర దేశాలు కూడా దీన్ని అనుకరించి సభ్యత్వం చెల్లించటంలో అల క్ష్యం చెయ్యటం జరుగుతోంది. ఫలితంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. చివరికి మొత్తం 193 సభ్య దేశాలకుగాను గత మే19 నాటికి కేవ లం 61 దేశాలు తమ బకాయిలను పూర్తి గా చెల్లించటంతో కొంత ఆర్థిక స్థితి మెరుగయ్యింది. శాశ్వత సభ్యత్వం వున్న ఐదు దేశాలు మానవాళికి ముప్పు కలిగించే యుద్ధం సంభవించినప్పుడు దానిని నివారించేందుకు జోక్యం చేసుకోవు. కారణం వాటి ఆయుధ ఉత్పత్తుల వ్యాపారం జో రందుకోవాలనేది దాని వెనుక వున్న ప్రధాన లక్ష్యం అన్నది నిపుణుల విశ్లేషణ. ఇవి అన్నీ పరిశీలిస్తే యుద్ధాన్ని ఆపలేని ఐక్యరాజ్యసమితి చేతులు ఎత్తేసినట్టే కనిపిస్తున్నది. 'ఎవరి దారి వారి ని వారు చూసుకోమనే' ఉద్దేశ్యంతో వున్న ఆ అంతర్జాతీయ సంస్థ 'వుంటేమి లేకుంటే నేమి' అని అనేక దేశాలు ప్రశ్నిస్తున్నాయి.

# నిరుపేదలకు రెండవ జాబితాలో ఇల్లు ఇప్పించే బాధ్యత నాది

అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో రాజకీయాలు లేవు, పార్టీలు లేవు

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసే వాళ్లే సర్పంచిగా ఎంపీటీసీగా పోటీ చేయాలి, వాళ్లనే మీరు ఎన్నుకోవాలంటూ గ్రామస్థులకు సూచన

కాయ కష్టం చేసుకుంటూ గుడిసెలో జీవిస్తున్న నిరుపేద రాములుకు అభయం. మన ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షలతో పాటు ఇల్లు పూర్తి అవ్వడానికి సాయం చేస్తానని భరోసా

సోమలింగమ్మ బాధను గడపలో కూర్చుని సావధానంగా విని కొడుకుకు ఫోన్ చేసి బాగా చూసుకోవాలని సూచన

గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**గట్టుప్పల్, జూన్ 29( ప్రభాత సూర్య):** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవడానికి ఉదయాన్నే గ్రామాలలో పర్యటిస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లోని నూతనంగా ఏర్పడ్డ గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో అన్ని వీధులు కలియతిరిగారు.. ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.. మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లులు రాని అర్హులైన నిరుపేదలకు రెండవ జాబితాలో ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.. కాయ కష్టం చేసుకుంటూ గుడిసెలో జీవిస్తున్న రాములు ఇంటికి వెళ్లి పరిశీలించారు.. రాములు కు ఇల్లు కట్టిస్తానని మాటిచ్చారు.. ప్రభుత్వం తరపున ఇచ్చే ఐదు లక్షలతో పాటు ఇల్లు పూర్తి అవ్వడానికి మిగిలిన ఆర్థిక సాయం చేసి ఇంటిని నిలబెడతానని అన్నారు... వీధుల గుండా తిరుగుతున్న సందర్భంలో కరెంటు లూజు లైన్స్, గృహాల మీదుగా వెళ్తున్న 11 కేవి కరెంటు లైన్ లను వెంటనే తొలగించాలని విద్యుత్ ఏఈ ని ఆదేశించారు... అంతంపేట నుండి దేవు లతండా, రాజ్యతండా కు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించారు. అంతంపేట నుండి నామాపురం గ్రామానికి వెళ్లే రోడ్డును పరిశీలించారు.. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాజకీయాలకు పార్టీలకు తావు లేదన్నారు. జనంలో ఏ సమస్య ఉన్న పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులకు ఉంటుందని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసే వాళ్లే సర్పంచులుగా ఎంపీటీసీలుగా పోటీ చేయాలని, ప్రజలు కూడా అటువంటి వాళ్ళని గెలిపించుకోవాలని సూచించారు. కొడుకుల బాగు కోసం తనకున్న ఎకరం పొలాన్ని అమ్మి ఇచ్చి ఏమీ లేకుండా ఉన్న స్థితిలో తన కొడుకులు చూసుకుంట లేరన్న సోమలింగమ్మ ఆవేదన ను గడపలో కూర్చుని సావధానంగా విన్నారు రాజ్ గోపాల్ రెడ్డి .. వెంటనే కొడుకుకు ఫోన్ చేసి మీ అమ్మని బాగా చూసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో గట్టుపల్ మండల అధికారులు, గట్టుప్పల్ మండలం ముఖ్య నాయకులు, అంతంపేట గ్రామ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు...

# మునుగోడు పట్టణంలోని కమ్మగూడెం గురుకుల బాలికల పాఠశాల సందర్శన

### పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన విద్యార్థినులు





**మునుగోడు, జూన్ 29( ప్రభాత సూర్య):** ఆదివారం తమ పిల్లల్ని కలవడానికి మునుగోడు పట్టణంలోని కమ్మ గూడెం గురుకుల హాస్టల్ దగ్గరికి పేరెంట్స్ రావడంతో.. హాస్టల్ గేటు ముందు పెద్ద సంఖ్యలో పేరెంట్స్ ఉండడాన్ని చూసి అటుగా వెళుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాహనాన్ని ఆపారు. మధ్యాహ్నం 1:30 గంటలకు పిల్లల్ని కలవడానికి అనుమతి ఉండడంతో.. పేరెంట్స్ అందరు గేటు దగ్గర ఎదురుచూస్తున్నారు.. పాఠశాలలోకి వెళ్లి 1:00 గంటకి లోనికి అనుమతి ఇవ్వండని డ్యూటీ టీచర్స్ చెప్పారు... విద్యార్థినిలు నీరు రావడంలేదని, భోజనం లో సరిపడా పెట్టడం లేదని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నీటి సమస్య ఎందుకు వస్తుందని డ్యూటీ డాక్టర్స్ అడగడంతో విద్యుత్ సరఫరా సరిగా లేదని చెప్పారు వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమస్య లేకుండా చూడాలన్నారు.. మెస్ కాంట్రాక్టర్ ను క్వాలిటీతో సరిపడా భోజనం పెట్టాలని, మరోసారి విద్యార్థినుల నుండి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని, మరో సారి ఇలా జరగకుండా చూడాలని హెచ్చరించారు...

# కుల, మత ఆధిపత్య భావజాలాన్ని అడ్డుకోవాలి

### ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహా

**సంస్థాన్ నారాయణపూర%శీ%, జూన్ 29(ప్రభాత సూర్య):** దేశంలో కుల, మత ఆధిపత్య భావజాల వ్యాప్తి జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజాతంత్ర, లౌకిక వాదులపై ఉందని ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ అన్నారు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ప్రజానాట్యమండలి 2వ మండల మహాసభ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ మతోన్మాద శక్తులు సాంస్కృతిక రంగాన్ని తమ గుప్పెట్లోకి తీసుకునే ప్రయత్నాలను తీవ్రం చేశాయన్నారు. నూతన ఆర్థిక విధానాల కారణంగా వస్తున్న ప్రజా సమస్యలపై పోరాడే ప్రజాకళలను వ్యాప్తి చెందకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. దానిలో భాగంగానే అభ్యుదయ సాహిత్యానికి, కళాకారులకు నిలయంగా ఉన్న కళా సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్రకు బీజేపీ పూనుకున్నదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజానాట్యమండలి కర్తవ్యం మరింత పెరిగిందనీ, మహా సభ కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, ప్రజాకళారూపాలను రూపొందించి ప్రజల్లోకి తీసుకువెళ్లాడానికి కృషి మరింత జరగాలని ఆకాంక్షించారు. కళాకారుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు సమకాలీన రాజకీయ అంశాలపై నూతన రచనలు తీసుకువచ్చి విశాల, ప్రత్యామ్నాయ సాంస్కృతిక ఉద్యమానికి అడుగులు పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు గుంటోజి సుదర్శన్ చారి, మండల అధ్యక్షులు బోయిని మల్లేష్, సీనియర్ నాయకులు గాజుల అంజయ్య, లాలయ్య, గాలయ్య, తదితరులు పాల్గొన్నారు



## కవితకు ఎస్సీ రిజర్వేషన్పై మెమోరండం అందజేసిన రజక నాయకులు

ఎస్సీ పై మండలిలో మాట్లాడిన కవితకు ధన్యవాదాలు




**హైదరాబాద్, జూన్ 29( ప్రభాత సూర్య)** దేశంలో ఒకే కులవృత్తి చేస్తున్న ఏకైక కులం రజక కులస్తులు మాత్రమే కాని భిన్న రిజర్వేషన్లు ఉండటం వల్ల అసమానతలు తలెత్తుతున్నాయని తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దాపురం కుమారస్వామి అన్నారు. బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత ని మర్యాద పూర్వకంగా కలిసిన రజక సంఘాల నాయకులు. తదనంతరం ఓయూ జేఏసీ డాక్టర్ ఎల్చాల దత్తాత్రేయ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రజక విద్యా సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవలూటి శంకర్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ గతంలో రజక కులస్తుల తరపున మండలిలో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత కి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో రజకుల సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని మండలిలో లేవనెత్తి మాకు న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ 18 రాష్ట్రాలలో ఎస్సీలుగా ఉన్నప్పుడు మిగతా 11 రాష్ట్రాలను ఎస్సీ జాబితాలో చేర్చుడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చిన సమస్య ఏమిటో తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, కల్లకుంట బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**గుండాల, జూన్ 29( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా : గుండాల మండలానికి చెందిన గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఇటుకల పరశురాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువులతో సత్కరించి వినతి పత్రం అందజేశారు అనంతరం గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు ఇటుకల పరశురాములు మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నూతన భవన నిర్మాణం కోసం రెండు గుంటల భూమి భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలంటూ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 1వ తారీకున గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల ఖాతాలో జీతాలు జమ చేయాలన్నారు జీవో 51 ని రద్దు చేసి జీవో 60 ప్రకారం కనీస వేతనం 25,500 అందించాలన్నారు గ్రామపంచాయతీ కార్మికులు నిరుపేద కుటుంబానికి చెందిన వారైనప్పటికీ ప్రభుత్వ సేవకుల సాకుతో సంక్షేమ పథకాలు సరిగ్గా అందించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈకార్యక్రమంలో సూదగాని రామచంద్రయ్య మారోజు నరసింహ చారి అన్నెపర్తి గిరిబాబు పందుల ఇందిర ఎలికట్టి మల్లయ్య తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ గా మాలిగ సిద్ధులు





**గుండాల, జూన్ 29( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలం సుద్దాల గ్రామ పాల సంఘం చైర్మన్ గా మాలిగ సిద్ధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా బత్తిని లక్ష్మి నర్సమ్మ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ మాలిగ సిద్ధులు మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి కొండపల్లి మొగలాల్ బత్తిని ఐలయ్య మీరలా కుమార్ మహెూదయ యాదయ్య మల్లయ్య రమేష్ మాధవరెడ్డి మల్లేష్ దయాకర్ రెడ్డి పుల్లారెడ్డి సురేష్ శంకరయ్య దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక మీసేవలో ఇసుక బుకింగ్

**అదిలాబాద్ :** ఇసుక సరఫరా విధానంపై తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవా కేంద్రాల్లో బుకింగ్ చేసుకునే విధానాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్‌యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు.రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవలో ఇసుక బుకింగ్ చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే ఇసుక అవసరం ఉన్న వాళ్లు? నేరుగా మీసేవ కేంద్రాలను సందర్శించవచ్చు. ప్రాథమిక వివరాలతో సులభంగా బుకింగ్ చేసుకోవచ్చు.ఈ కొత్త విధానం ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చు. ప్రజలు వారి సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించారు. మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. ఆ తర్వాత ఇతర వివరాలను ఎంట్రీ చేస్తారు. ఏ ప్రాంతానికి ఇసుక కావాలనే వివరాలను స్పష్టంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో జిల్లా, మండలం, గ్రామం, ల్యాండ్ మార్క్ తో పాటు పిన్ కోడ్ వివరాలను నమోదు చేయాలి.

## బోనం ఎత్తిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం



**రామడుగు, జూన్ 29( ప్రభాత సూర్య ):** చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం కొరుటపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలకు హాజరై అమ్మవారి గుడిలో దర్శనం చేసుకోని అనంతరం రామడుగు గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కు హాజరై బోనం ఎత్తుకోని అమ్మవారి గుడికి వెళ్ళి దర్శనం చేసుకున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.రామడుగు మండల ప్రజలపై అమ్మవారి అశిస్సులు ఉండాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ రామడుగు మండలం అధ్యక్షులు జవ్వాజి హరిష్, దేశరాజుపల్లి సర్పంచ్ కోల రమేష్, మాజి ఎంపిటీసి నరేందర్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి పంజాల శ్రీను, స్వామి, లక్ష్మణ్, మనీష్ , అజయ్, మదు, బిట్టు, రాజన్ కుమార్, ఆసిఫ్, కర్ణ శ్రీను, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు,కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## బండారు వెంకయ్య విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్స తాతా మధు,కందాల ఉపేందర్ రెడ్డి



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బండారు వీరబాబు తండ్రి కీర్తిశేషులు బండారు వెంకయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి సండ్ర వెంకట వీరయ్య.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య వేముల వీరయ్య డిసిసిబి డైరెక్టర్లు నాగు బండి శ్రీనివాసరావు ఇంటూరి శేఖర్ కోటి సైదా రెడ్డి అనగాని నరసింహారావు వాజిద్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

### -డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారి గా పనిచేస్తూ ఈ నెల 30వ తేదీన ఉద్యోగ పదవీ విరమణ చేయుచున్న రామన్నపాలెం బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి కోట వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ ఫంక్షన్ ఈరోజు మధిర లోని రెడ్డీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఉద్యోగం లోకి వచ్చిన రోజే మన రిటైర్మెంట్ తేదీ కూడా నిర్ణయించబడుతుంది.ఈ మధ్యకాలంలో మనము ఏ విధమైన సేవలు అందించామో అదే మన చరిత్రగా ఉంటుంది. కోట వెంకటేశ్వర్లు ఏ స్థాయిలో ఉన్న విద్యార్థుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడ్డారని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేపర్స్ మొత్తం వారం రోజుల్లోగా పూర్తి చేసి వారికి అందిస్తామని రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు.కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ కోట వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగిగా మరియు వసతి గృహ సంక్షేమ అధికారిగా చాలా బాగా పనిచేశారని పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకున్నారని వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించారని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో మధిర సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు మహబూబాబాద్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శివ భాస్కర్ టీఎన్జీవోస్ సత్తుపల్లి అధ్యక్షుడు సిహెచ్.కృష్ణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకట్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ ఆర్.నాగరాజు ఆఫీస్ సూపర్నెంట్ వెక్కిరాల శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ అస్లాం ఖాన్ వసతి గృహ సంక్షేమ అధికారులు శరత్ బాబు అంజి బాబు ధనలక్ష్మి, ప్రభాకర్ సలీం వెంకటేశ్వర్లు మరియమ్మ, జానీ బేగం రాజేశ్వరరావు నాగేశ్వరరావు నాగరాజు రమేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 'మనుస్మృతి' పేరుతో మహిళల హక్కులను హరించే కుట్ర.. మండిపడిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తోందని, మహిళా హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ఘోర ప్రయత్నం జరుగుతోందని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా బీజేపీ వాళ్ళకి రాజ్యాంగం కాదు, మనుస్మృతి కావాలి. మహిళల హక్కులను తొలగించే ప్రయత్నమే ఇది. ఈ మధ్య ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హొసబాలే 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించాలంటూ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోవడానికి లేదు.

# ఉద్యమకారుల దీక్షలను విజయవంతం చేయండి

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జులై 3,4,5 తేదీలలో తెలంగాణ అమరవీరుల ప్రాంగణం ఉస్మానియా క్యాంపస్ హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల దీక్షలను విజయవంతం చెయ్యాలని పిలుపునిస్తూ సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాల పాటు పోరాటం సాగింది. ఇందులో తొలిదశ పోరాటం 1969 నాటిదైతే మలిదశ ఉద్యమ పోరాటం 2000 సంవత్సరంలో జరిగిందని ఈ రెండు దశల్లోనూ బలిదానాలు జరిగాయి. త్యాగాలు వీరబూసాయి కొందరు ఆత్మార్పణ చేసి మరి కొందరు సర్వం కోల్పోయి జైలు పాలై కేసులపాలైనా యాతనలు పడ్డారు.అలాంటి త్యాగధనల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో తమకు ఆదరణ మరియు గౌరవం లభిస్తుందని ఉద్యమకారులు భావించారు.కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉద్యమకారులకు శూన్యహస్తమే మిగిలింది. ఇది గమనించిన ఇప్పటి ప్రభుత్వం (కాంగ్రెస్) నాయకులు ఉద్యమకారులకు ఏవేవో చేస్తామని హామీలు ఇచ్చారు.18 నెలలు గడిచిన పట్టించుకోలేదు. అందువల్ల తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు జూలై 3, 4,5 తేదీలలో హైదరాబాదు లోని ఉస్మానియా క్యాంపస్లో తెలంగాణ అమరవీరుల ప్రాంగణంలో దీక్ష కార్యక్రమములు మూడు రోజులు నిర్వహించటం జరుగుతుంది.దీక్షా కార్యక్రమానికి ఉద్యమకారులు విద్యావేత్తలు మేధావులు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు యువజన సంఘాలు తెలంగాణ ప్రజలందరూ భాగస్వాములై ఈ మూడు రోజుల దీక్షా



కార్యక్రమాలని ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారములు అందించి విజయవంతం చేయాలని కోరారు.ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ఉద్యమకారులకు ప్రతినెల 25 వేల పెన్షన్ ఇవ్వాలని ఉద్యమకారులకు అట్లాగే 25 వేల పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు అందరికీ వారి పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరకపల్లి ఎల్లయ్య జిల్లా ఆర్గనైజర్ ఎం రాతి కొండల్ రావు రాష్ట్ర కోశాధికారి కుదురు పాక ఉదయ్ మలిదశ ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు భట్టు రాజేందర్ లింగంపల్లి సతీష్ ఎల్ హెచ్పిఎస్ చౌహన్ రాష్ట్ర నాయకులు మురళి మొగిలి నాగేశ్వరరావు తుమ్మరబత్తిని కోమరుబత్తిని రాజేష్ ఒట్టే నాగరాజు పగడాల శీను అంచ యాకయ్య రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మరో వివాదాన్ని లేపిన రేవంత్

**హైదరాబాద్ :** పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు రేషన్ కార్డులపై ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నాయి. గతంలో రూ.2 కిలో బియ్యం ఇవ్వగా, తర్వాత రూ.5 తీసున్నారు. వైఎస్సార్ హయాంలో రూపాయికి కిలో ఇచ్చారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. ఇక రేషర్ కార్డు లేని పేదల ఆకలి తీర్చేందుకు తమిళనాడులో మాజీ సీఎం జయలలిత అమ్మ క్యాంటీన్లు ప్రారంభించింది. దాని స్ఫూర్తితో ఏపీలో అన్న క్యాంటీన్లు, తెలంగాణలో అన్నపూర్ణ క్యాంటీన్లు ప్రారంభించారు. అయితే ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత రెడ్డి ఇందిర క్యాంటీన్లు తెరవడం వివాదానికి తెరతీసింది. తెలంగాణలో అన్నపూర్ణ కేంద్రాలను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చడం రాజకీయ చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యగా, తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్నా క్యాంటీన్ల నమూనాల స్ఫూర్తితో రూపొందింది. అయితే, ఈ పేరు మార్పు తెలంగాణ ఉద్యమ చరిత్రతో ముడిపడిన సున్నితమైన అంశాలను లేవనెత్తి, విమర్శలను రేకెత్తించింది.2014లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభించింది. ఈ కేంద్రాలు పేదలకు రూ.5కే భోజనం అందించే లక్ష్యంతో రూపొందాయి, హైదరాబాద్‌లో 150కి పైగా కేంద్రాల ద్వారా రోజుకు 40 వేల మందికి ఆహారం అందుతోంది. ఇటీవల, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఈ కేంద్రాలను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చడానికి నిర్ణయించింది. అదనంగా, రూ. 5కే బ్రేక్‌ఫాస్ట్‌ను ప్రవేశపెట్టడం, 11 శాశ్వత నిర్మాణాలను పునరుద్ధరించడం, 139 కొత్త స్థానాల్లో క్యాంటీన్ల నిర్మాణం చేపట్టడం వంటి ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. పాత అన్నపూర్ణ కేంద్రాలకే ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చాలని నిర్ణయించింది.ఇందిరా క్యాంటీన్ పేరు మార్పు నిర్ణయం తెలంగాణలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. ఇందిరా గాంధీ, 1969లో తొలిదశ తెలంగాణ ఉద్యమాన్ని, జై ఆంధ్ర



ఉద్యమాన్ని అణచివేసిన నాయకురాలిగా చరిత్రలో నమోదైన వ్యక్తి. ఆమె హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించడం ద్వారా తెలంగాణ ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లు విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ చారిత్రక నేపథ్యం కారణంగా, ఇందిరా పేరును క్యాంటీన్లకు ఉపయోగించడం తెలంగాణ సెంటిమెంట్‌కు వ్యతిరేకమని బీఆర్ఎస్ వంటి విపక్షాలు వాదిస్తున్నాయి.బీఆర్ఎస్ నాయకురాలు కవిత, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేర్లు మార్చడంపై దృష్టి సారిస్తూ, తెలంగాణ సిద్ధాంతాలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. అన్నపూర్ణ అనే పేరు దేవతామూర్తిని సూచిస్తూ, పేదలకు ఆహారం అందించే ఉద్దేశానికి ప్రతీకగా ఉందని, ఇందిరా పేరు రాజకీయ కుటుంబాన్ని గుర్తు చేస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ "గరీబీ హఠావ్" నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలిగా ఈ పేరు సముచితమని వాదిస్తున్నారు. క్యాంటీన్ల లక్ష్యం పేదలకు సరసమైన ధరల్లో ఆహారం అందించడమే కాబట్టి, ఇందిరా పేరు ఈ ఉద్దేశానికి తగినదని వారి భావన. అదనంగా, ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీకి రాజకీయ లబ్ధిని చేకూర్చే ప్రయత్నంగా కనిపిస్తుంది.పేరు మార్పు కంటే, క్యాంటీన్ల నాణ్యత, సౌలభ్యం, విస్తరణపై దృష్టి సారించడం ద్వారా పేదలకు మరింత ప్రయోజనం చేకూరవచ్చు. ఇందిర పేరు చారిత్రక వివాదాలతో ముడిపడి ఉండటం వల్ల, స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించే పేరును ఎంచుకోవడం లేదా అన్నపూర్ణ వంటి తటస్థమైన పేరును కొనసాగించడం రాజకీయ వివాదాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వం ఈ క్యాంటీన్ల ద్వారా సేవలను మెరుగుపరచడంపై దృష్టి పెడితే, ప్రజల ఆదరణను పొందే అవకాశం ఉంది.

# మీడియా ముసుగులో స్లాటర్ హౌస్‌లు నడుతున్నారు

**సూర్యాపేట:** మీడియా ముసుగులో కొంతమంది స్లాటర్ హౌస్‌లు నడుపుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిత్వాలను హననం చేసే దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. మీడియా ముసుగులో దాడి చేస్తే కేసీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీ దాడులకు తాము ప్రతి దాడులు చేస్తే తట్టుకోలేరని చెప్పారు. సూర్యాటపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీడియా ముసుగులో ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్‌లపై అసత్య ప్రచారాలు చేస్తున్నదని కాంగ్రెస్ పైమండిపడ్డారు. ఏడాదిన్నరగా మీడియాని అడ్డం పెట్టుకుని కేసీఆర్‌పై కుట్రలు చేస్తూన్నరని చెప్పారు. తమను ఇబ్బందిపెట్టే వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని, చంద్రబాబు , రేవంత్‌ను చూసి మురుస్తున్న వారిని భవిష్యత్తులో ఎవ్వరూ కాపాడలేరని స్పష్టం చేశారు. పథకం ప్రకారమే బీఆర్ఎస్‌పై దుర్మార్గానికి పాల్పడుతున్నారని చెప్పారు. మీడియా కేంద్రాల ముసుగులో కబేళాలు (స్లాటర్ హౌస్‌లు) నడుపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణాను ఆంధ్ర నుంచి విడదీశారనే అక్కసుతోనే కేసీఆర్‌పై కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ పిటిషన్లపై ప్రేక్షక పాత్రపోషించే పోలీసులు.. తమపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. 'రాజకీయ పార్టీలుగా మేమూ మేమూ తేల్చుకుంటాం. మీడియా అసత్య ప్రచారాలెందుకు. ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ పైనా మీ




దాడి వేరే విధంగా ఉంటది. కేసీఆర్‌ది మొదటినుంచి గొప్ప క్షమాగుణం. ఆయన క్షమించినా మేము క్షమించం. భేషరతుగా మహా న్యూస్ యాజమాన్యం కేసీఆర్, కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన అన్ని రంగాల్లో విఫలమైంది. సాగునీళ్ల విషయంలో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి అజ్ఞానులు. మంత్రులకు పాలన చేతకాక ప్రతిరోజు కేసీఆర్‌ను ప్రేలాపనలు. ఉద్యమం నుంచి వచ్చినోళ్లం కేసులకు భయపడతామా. మహా న్యూస్‌పై దాడి చేశారని మొసలి కన్నీరు కారుస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై అక్కసుతో అదేపనిగా పెట్టుకొని దాడులు చేస్తున్నారు. నిన్న జరిగింది దాడి కాదు.. నిరసన మాత్రమే. మా సహనానికి పరీక్ష పెట్టొద్దు. మీడియా ముసుగులో మీ ఇష్టం వచ్చిన బూతులు మాట్లాడితే ఎవరు ఊరుకుంటారు. బిన్ లాడెన్ లాగా ఎక్కడ దాక్కున్నా పట్టుకొని మీపని చెప్తాం. సంవత్సర కాలంగా మీ చెంచా గాళ్లు ప్రభుత్వాన్ని పాలిస్తున్నారు. వాళ్లను అడ్డం పెట్టుకుని నడుపుతున్న స్లాటర్ హౌసులను వదిలిపెట్టం. మా తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. సూర్యాపేట జిల్లాలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయి. రైతాంగం అప్పులపాలైతు న్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే నీళ్లు తెచ్చే పరిస్థితి లేదు. ఏ రాష్ట్రం కూడా ఎన్‌డీఎస్‌ఏ అనుమతుల కోసం ఎదురు చూడదు. రాజకీయ డ్రామాలు ఆపి వెంటనే కన్నేపల్లి పంపులు ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలి. రైతులను గోస పెట్టి.. మేము మాత్రం సుఖపడుతామంటే ఊరుకోం. ఇకనైనా కేసీఆర్‌పై ఏడుపు ఆపి అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిద'ని జగదీష్ రెడ్డి అన్నారు.

బిజినెస్

# పట్టాలెక్కిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పట్టాలెక్కింది. ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాలు, మూసీ పునరుజ్జీవం, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ తదితర అభివృద్ధి ప్రణాళికలతో నగర స్థిరాస్తి రంగం పుంజుకుంది. ఈ ఏడాది తొలి త్రైమాసికం (క్యూ1)లో నగరంలో 10,741 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. గతేడాది క్యూ1తో పోలిస్తే కేవలం 3 శాతం తగ్గుదల కనిపించింది. గృహ కొనుగోలుదారులు ప్రీమియం, హైఎండ్ లగ్జరీ గృహాలకే మొగ్గు చూపిస్తుండటంతో అందుబాటు, మధ్యస్థాయి గృహాల లాంచింగ్స్ స్వల్పంగా తగ్గాయని కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక వెల్లడించింది.



**హాట్‌స్పాట్ ప్రాంతాలివే..**

లాంచింగ్స్‌లో పశ్చిమ హైదరాబాద్ ఆధిపత్యాన్ని చలాయిస్తోంది. మొత్తం లాంచింగ్స్‌లో ఈ జోన్ వాటా ఏకంగా 51 శాతంగా ఉంది. వెస్ట్ హైదరాబాద్‌లో నానక్‌రాంగూడ ప్రధాన హాట్‌స్పాట్‌గా నిలిచింది. లాంచింగ్స్‌లో ఉత్తర హైదరాబాద్ వాటా 18 శాతంగా ఉండగా.. ఈ జోన్‌లో బాచుపల్లి హాట్‌స్పాట్‌గా ఉంది. ఇక, దక్షిణ హైదరాబాద్ వాటా 17 శాతంగా ఉండగా.. రాజేంద్రనగర్ హాట్‌స్పాట్‌గా ఉంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి పశ్చిమ హైదరాబాద్ చోదకశక్తిగా ఉన్నప్పటికీ.. రెండేళ్లుగా క్రమంగా తగ్గుతోంది. ఇదే సమయంలో భూమి లభ్యత, అందుబాటు ధరల కారణంగా ఉత్తర, తూర్పు, దక్షిణ హైదరాబాద్ ప్రాంతాలు క్రమంగా వృద్ధి చెందుతున్నాయి. శివారు ప్రాంతాలలో గృహ నిర్మాణాలు పెరుగుతుండటమే దీనికి ప్రధాన కారణం.

**హైఎండ్ లగ్జరీదే ఆధిపత్యం..**

2025 క్యూ1లో దేశంలోని 8 ప్రధాన నగరాలలో లాంచింగ్స్‌లో అత్యధికంగా 83 శాతం హైఎండ్ లగ్జరీ యూనిట్లు హైదరాబాద్‌లోనే లాంచింగ్ అయ్యాయి. నగరంలో 2024 క్యూ1లోని లాంచింగ్స్‌లో ప్రీమియం ఇళ్ల వాటా 34 శాతంగా ఉండగా.. 2025 క్యూ1 నాటికి ఏకంగా 70 శాతానికి పెరిగింది. నానక్‌రాంగూడ, గండిపేట, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాలలో ప్రీమియం ఇళ్లకు అత్యధిక డిమాండ్ ఉంది. లాంచింగ్స్‌లో మధ్యస్థాయి విభాగం గృహాల వాటా 17 శాతంగా ఉంది. అత్యధికంగా బాచుపల్లిలో ఈ తరహా ఇళ్లకు గిరాకీ ఉంది. తూర్పు హైదరాబాద్‌లో ఎక్కువగా ఓపెన్ ప్లాట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది.

**పెరిగిన ఇళ్ల అద్దెలు..**

నగరంలో గృహాల అద్దెలు గతేడాది క్యూ1తో పోలిస్తే 7 శాతం పెరిగాయి. బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, మాదాపూర్, గచ్చి‘చిలి, నార్సింగి, కోకాపేట ప్రాంతాల్లోని అద్దె ఇళ్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఐటీ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్, ఇతర ఉన్నతస్థాయి వర్గాలు ఆయా ప్రాంతాలలో నివసించేందుకు ఆసక్తి చూపిస్తుండటమే అద్దెల పెరుగుదలకు ప్రధాన కారణం.

**ఆఫీసు స్పేస్ అదరహో..**

నగరంలో 2025 క్యూ1లో 18.2 లక్షల చ.అ. నికర ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరిగాయి. గతేడాది క్యూ1తో పోలిస్తే ఇది 11 శాతం ఎక్కువ. లక్ష చ.అ. కంటే ఎక్కువ విస్తీర్ణమైన ఆఫీసు లీజులు అత్యధికంగా జరిగాయి. హెల్త్‌కేర్, ఫార్మా, బ్యాంకింగ్ రంగాలలో కంపెనీల విస్తరణల కారణంగా లావాదేవీలలో వృద్ధి నమోదైంది. 2025 క్యూ1లోని ఆఫీసు స్పేస్ లీజులలో అత్యధికంగా 32 శాతం హెల్త్‌కేర్ అండ్ ఫార్మా రంగాలది కాగా.. ఆ తర్వాత ఐటీ%-%బీపీఎం విభాగం 21 శాతం, బ్యాంకింగ్ అండ ఫైనాన్షియల్స్ విభాగం వాటా 11 శాతంగా ఉంది. మాదాపూర్ (81 శాతం), గచ్చి‘చిలి (16 శాతం) ప్రాంతాల్లోని ఆఫీసు స్పేస్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది.

**సప్లయి 13.2 లక్షల చ.అ.**

ఇక నగరంలో 2025 క్యూ1లో కొత్తగా మార్కెట్‌లోకి 13.2 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ సప్లయి అయింది. అయితే గతేడాది క్యూ1తో పోలిస్తే మాత్రం ఇది 55 శాతం తగ్గుదల. ఆఫీసు స్పేస్ ప్రాజెక్టుల అనుమతుల జారీలో జాప్యమే ఈ తగ్గుదలకు ప్రధాన కారణం. నగరంలో కార్యాలయ స్థలాల అద్దెలు గతేడాది క్యూ1తో పోలిస్తే 13 శాతం మేర పెరిగాయి. అత్యధికంగా మాదాపూర్‌లో అద్దెలు పెరిగాయి. ఈ ప్రాంతంతో పోలిస్తే గచ్చిబౌలిలో కిరాయిలు 20-25 శాతం తక్కువగా ఉన్నాయి. మెట్రో ఫేజ్-2, హెచ్-సిటీ రోడ్ల విస్తరణ వంటి మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళికలతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. దీంతో దీర్ఘకాలంలో ఆఫీసు అద్దెలు మరింత వృద్ధి చెందుతాయి.

## బ్యాటరీ ఆదా కోసం ఈ టిప్స్ పాటిస్తున్నారా? తప్పులో కాలేసినట్లే!



**ఇంటర్నెట్ డెస్క్:** కాలక్రమంలో స్మార్ట్‌ఫోన్లలో ఎన్నో మార్పులొచ్చాయి. కెమెరా పనితీరు మెరుగైంది. బ్యాటరీ సామర్థ్యం పెరిగి ఫాస్ట్ ఛార్జింగ్ అందుబాటులోకి వచ్చింది. వేగం అనేక రెట్లు పెరిగింది. ఇన్ని మార్పులొచ్చినా సగటు స్మార్ట్‌ఫోన్ యూజర్ తాపత్రయమంతా బ్యాటరీ సేవింగ్ గురించే. బ్యాటరీని ఆదా చేయడానికి కొందరైతే చేయని ప్రయత్నం ఉండదు. ఈ క్రమంలో అప్పుడెప్పుడో వాడిన ఫోన్ల మాదిరిగా ఇప్పటి ఫోన్లకు అవే టిప్స్‌ను పాటిస్తుంటారు. ఇవి బ్యాటరీని ఏమాత్రం ఆదా చేయవని చెప్తున్నారు టెక్ నిపుణులు. అలా, నేటితరం స్మార్ట్‌ఫోన్లకు సరిపోని ఆ బ్యాటరీ సేవింగ్ టిప్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

**యాప్స్ క్లియర్**

ఫోన్‌లో యాప్స్ ఓపెన్ చేసి అలానే ఉంచేస్తే అవి బ్యాగ్రౌండ్‌లో రన్ అయ్యి ఎక్కువ బ్యాటరీని ఖర్చు చేస్తాయనేది ఒకప్పటి మాట. మోడరన్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో బ్యాగ్రౌండ్ రన్ అయ్యే యాప్స్ ఆటోమేటిక్‌గా పాజ్ అవుతాయి. ఒకవేళ మీరే పదే పదే యాప్స్‌ను క్లియర్ చేయడం వల్ల అవి ర్యామ్ మెమొరీ నుంచి తొలగిపోయి.. మళ్లీ ఓపెన్ చేసేటప్పుడు మరింత బ్యాటరీని ఖర్చు చేస్తాయి.

**ఓవర్ ఛార్జింగ్‌తో చేటా?**

స్మార్ట్‌ఫోన్‌ను ఎక్కుసేపు ఛార్జింగ్ చేయడం వల్ల బ్యాటరీ వేడెక్కి దాని జీవితకాలం తగ్గిపోతుందనేది మరో వాదన. నేడు అన్ని స్మార్ట్‌ఫోన్ కంపెనీలూ ఆధునిక టెక్నాలజీని అనురిస్తున్నాయి. ఓవర్ ఛార్జింగ్ కాకుండా నిలువరిస్తున్నాయి. ఇప్పటి స్మార్ట్‌ఫోన్లు నూరు శాతం ఛార్జింగ్‌ను చేరుకునేటప్పుడు స్లోగా ఛార్జ్ అవ్వడాన్ని గమనించొచ్చు.

**బ్యాటరీ జీరో చేయాలా?**

బ్యాటరీ జీరో చేయకుండా మళ్లీ ఛార్జింగ్ చేయడం వల్ల దాని సామర్థ్యం తగ్గిపోతుందనే వాదన ఒకప్పుడు ఉండేది. నికెల్-కాడ్మియం బ్యాటరీల్లో ఈ సమస్య ఉండేది. బ్యాటరీ పూర్తిగా డిశ్చార్జ్ అవ్వకుండా (0%) చేయకుండా పదేపదే పాక్షికంగా ఛార్జ్ చేయడం వల్ల ‘మెమొరీ ఎఫెక్ట్’ కారణంగా అవి తమ పూర్తి సామర్థ్యాన్ని వినియోగంచలేకపోయేవి. ఇప్పుడొస్తున్న లిథియం అయాన్ బ్యాటరీల్లో ఆ సమస్య లేదు. మీ ఫోన్ బ్యాటరీని ఎప్పుడు కావాలంటే అప్పుడు ఛార్జ్ చేసుకోవచ్చు.

**మరేం చేయాలి?**

ఆధునిక స్మార్ట్‌ఫోన్లలో బ్యాటరీ సేవ్ చేయాలంటే స్క్రీన్ బ్రైట్‌నెస్ తగ్గించడం లేదా ఆటో బ్రైట్‌నెస్ వినియోగించడం ఉత్తమం. డార్క్ మోడ్ లేదా డార్క్ థీమ్‌ను ఆన్ చేసుకోండి. 5%+/4+% డేటాను అవసరం లేనప్పుడు 2%+/3+%కి మార్చండి. అనవసర యాప్‌ల నోటిఫికేషన్స్, వైబ్రేషన్, హాప్టిక్ ఫీడ్‌బ్యాక్ వంటివి ఆఫ్ చేయండి. ఛార్జింగ్ శాతం తగ్గినప్పుడు బ్యాటరీ సేవర్, లో-పవర్ మోడ్ను వినియోగించండి. వాటివల్ల సీపీయూ పనితీరు తగ్గి బ్యాటరీ ఎక్కువసేపు వస్తుంది. ఫోన్ సాఫ్ట్‌వేర్, యాప్‌లను అప్‌డేట్ చేడమూ ముఖ్యమే. స్మార్ట్‌ఫోన్‌ను అప్పుడప్పుడు రీస్టార్ట్ చేయడం వల్ల ఫోన్ పనితీరు కూడా బాగుంటుంది.

# అనంత్ అంబానీ వార్షిక వేతనం రూ.10-20 కోట్లు?



ఇంటర్నెట్ డెస్క్: బిలియనీర్ ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ఇటీవల రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. మే 1న బాధ్యతలు చేపట్టిన ఆయన.. అయిదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ఆయన జీతభత్యాలకు సంబంధించిన వివరాలు బయటకు వచ్చాయి. షేర్‌హోల్డర్ నోటీసు ప్రకారం.. ఆయన రూ.10-20 కోట్ల వార్షిక వేతనం అందుకోనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కంపెనీ లాభాలపై కమీషన్ సహా అనేక ప్రోత్సాహకాలు లభించనున్నాయి. వారసత్వ ప్రణాళికలో భాగంగా 2023లో ముకేశ్ అంబానీ తన ముగ్గురు పిల్లలు ఈశా, ఆకాశ్, అనంత్‌లను ఆర్ఐఎల్ బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా చేర్చుకున్నారు. నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా ముగ్గురికీ ఎటువంటి వేతనం లభించదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సమావేశాలకు హాజరైనందుకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున సిట్టింగ్ ఫీజుతోపాటు కంపెనీ లాభంపై కమీషన్ రూపంలో రూ.97 లక్షల చొప్పున చెల్లించారు. ఈ క్రమంలోనే 2025 ఏప్రిల్‌లో అనంత్ అంబానీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుంచి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

**ఇంతకీ మీ క్రెడిట్ స్కోర్‌ను ఎలా లెక్కిస్తారో తెలుసా?**

“జీతభత్యాలు తదితరాలు కలుపుకొని అనంత్ అంబానీ ఏటా రూ.10- రూ.20 కోట్ల వరకు అందుకోనున్నారు. వసతి, ప్రయాణం, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌తోపాటు సంస్థ కల్పించే భద్రత సదుపాయాలు వంటివి లభిస్తాయి. జీతభత్యాలకు అదనంగా.. నికర లాభాల ఆధారంగా పారితోషికం పొందుతారు” అని రిలయన్స్ సంస్థ తన నోటీసులో తెలిపింది. ఇదిలా ఉండగా.. అనంత్ అంబానీ బ్రౌన్ విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. సంస్థ ఇంధన వ్యాపారాలను చూసుకుంటున్నారు. ముకేశ్ వారసుల్లో రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియామకమైన తొలి వ్యక్తి ఆయనే.

## సౌతాఫ్రికా క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం..
# చరిత్ర సృష్టించిన కేశవ్ మహారాజ్



సౌతాఫ్రికా క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. ఆ దేశం తరపున తొలిసారి ఓ స్పిన్నర్ టెస్ట్‌ల్లో 200 వికెట్లు తీశాడు. సౌతాఫ్రికా తరపున 200 టెస్ట్ వికెట్ల మార్కును ఇప్పటివరకు ఏ స్పిన్నర్ తాకలేదు. ఆ దేశం తరపున 200కు పైగా టెస్ట్ వికెట్లు తీసిన బౌలర్లంతా ఫాస్ట్ బౌలర్లే. సౌతాఫ్రికా తరపున టెస్ట్‌ల్లో 200 వికెట్లు తీసిన తొలి స్పిన్ బౌలర్‌గా కేశవ్ మహారాజ్ రికార్డు నెలకొల్పాడు. జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో కేశవ్ ఈ ఘనత సాధించాడు. జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ వికెట్ కేశవ్‌కు 200వ టెస్ట్ వికెట్. కేశవ్ తర్వాత టెస్ట్‌ల్లో సౌతాఫ్రికా తరపున అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్లుగా టేఫీల్డ్ (170), పాల్ ఆడమ్స్ (134), పాల్ హ్యారిస్ (103), నికీ బోయే (100) ఉన్నారు. ఓవరాల్‌గా టెస్ట్‌ల్లో సౌతాఫ్రికా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా డేల్ స్టెయిన్ (439) ఉన్నాడు. అతని తర్వాత షాన్ పోలాక్ (421), ఎన్తిని (390), రబాడ (336), డొనాల్డ్ (330), మోర్కెల్ (309), కల్లిస్ (291), ఫిలాండర్ (224) 200 కంటే ఎక్కువ వికెట్లు తీసిన వారిలో ఉన్నారు. వీరంతా ఫాస్ట్ బౌలర్లే. మ్యాచ్ విషయానికొస్తే.. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బులవాయో వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో రెండో రోజు ఆట కొనసాగుతుంది. రెండో సెషన్ సమయానికి జింబాబ్వే 3 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. బ్రియాన్ బెన్నెట్ (19) రిటైర్డ్ హర్ట్ కాగా.. కైటానో 0, వెల్చ్ 4, క్రెయిగ్ ఎర్విన్ 36 పరుగులకు ఔటయ్యారు. సీన్ విలియమ్స్ (81), వెస్లీ మెదెవెరె (15) క్రీజ్‌లో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో కోడి యూసఫ్ 2, కేశవ్ మహారాజ్ ఓ వికెట్ తీశారు. అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 418 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. లుహాన్ డ్రి ప్రిటోరియస్ (153), కార్బిన్ బాష్ (100 నాటౌట్) సెంచరీలతో కదంతొక్కారు. డెవాల్డ్ బ్రెవిస్ (51) మెరుపు అర్ధ సెంచరీతో రాణించారు. మిగతా ఆటగాళ్లలో టోని డి జోర్జి 0, బ్రీట్జ్కే 13, ముల్దర్ 17, బెడింగ్హమ్ 0, వెర్రిన్ 10, కెప్టెన్ కేశవ్ మహారాజ్ 21, కోడి యూసఫ్ 27, మఫాకా 9 (నాటౌట్) పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో చివంగ 4, ముజరబానీ 2, మసరద్జ, మసెకెస తలో వికెట్ తీశారు.

## బుమ్రాపైనే ఎక్కువగా ఆధారపడొద్దు.. కుల్దీప్‌ను ఆడించాలి



ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ఆరంభించిన భారత జట్టు సిరీస్ సమం చేయాలనే పట్టుదలతో ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే రెండో టెస్టులో విజయమే లక్ష్యంగా నెట్స్‌లో గంటలకొద్దీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారు టీమిండియా క్రికెటర్లు. అయితే.. సిరీస్‌లో కీలకమైన ఈ మ్యాచ్‌కు వర్క్‌లోడ్ కారణంగా పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉండడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యలో మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ జట్టు కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టు ఎక్కువగా బుమ్రాపై ఆధారపడుతోందని.. అలాకాకుండా బౌలర్లు సమిష్టిగా రాణించాలని అజారుద్దీన్ అభిప్రాయపడ్డాడు. ‘భారత జట్టు బౌలింగ్ యూనిట్‌లో బుమ్రాపై అతిగా ఆధారపడుతోంది. ప్రతిసారి అతడు మెరుగైన ప్రదర్శన చేయలేడు కదా. పైగా ఇంగ్లండ్ పిచ్‌ల మీద అనుభవజ్ఞులైన బౌలర్లు ఉంటేనే వికెట్లు తీయగలం. అందుకే.. రెండో టెస్టులో కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలి. చైనామన్ బౌలర్ అయిన కుల్దీప్ వైవిధ్యమైన బంతులతో బ్యాటర్లను బోల్తా కొట్టించగలడు. ఈమధ్య అతడు గొప్పగా రాణిస్తున్నాడు’ అని అజారుద్దీన్ తెలిపాడు. లీడ్స్ టెస్టులో అనూహ్య ఓటమిపై కూడా ఈ దిగ్గజ క్రికెటర్ స్పందించాడు. ‘బ్యాటింగ్ యూనిట్ ముఖ్యంగా లోయరార్డర్ వైఫల్యంతో ఓటమి ఎదురైంది. రెండో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తు చేయాలంటే పక్కాగా సిద్ధమవ్వాలి. వికెట్లు తీయగల బౌలర్లను తీసుకోవాలి. అప్పుడే సిరీస్ సమయం చేయగలుగుతాం. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ విషయానికొస్తే అతడికి ఇదే మొదటి సిరీస్. తొలి మ్యాచ్‌తోనే అతడి సారథ్యంపై అంచనాకు రాలేం. గిల్ ఈమధ్యే పగ్గాలు చేపట్టాడు కాబట్టి అతడికి కొంత సమయం ఇవ్వాలి. అతడిపై ఇప్పుడిప్పుడే విమర్శలు ఎక్కుపెట్టడం సరికాదు’ని అజారుద్దీన్ అన్నాడు. భారత్, ఇంగ్లండ్‌ల మధ్య రెండో టెస్టు జూన్ 30న ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగనుంది.

స్పోర్ట్స్

## ఐసీసీ కోడ్ ఉల్లంఘన.. వెస్టిండీస్ హెడ్‌కోచ్ మ్యాచ్ ఫీజులో కోత



వెస్టిండీస్ హెడ్‌కోచ్ డారెన్ సమీపై అంతర్జాతీయ క్రికెట్ మండలి క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. ఐసీసీ నియమావళిని అతిక్రమిస్తూ టీవీ అంపైర్ నిర్ణయాన్ని బహిరంగా తప్పుపట్టినందుకు అతడికి మ్యాచ్ ఫీజులో కోత విధించింది. అంతేకాదు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మ్యాచ్ అనంతరం సమీపై రిఫరీ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. దాంతో, విచారణ సమయంలో విండీస్ కోచ్ తన పొరపాటును అంగీకరించాడు. మ్యాచ్ అధికారిని బాహాటంగా విమర్శించినందుకు.. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది ఐసీసీ. ‘మీ పని మీరు సక్రమంగా చేయండి అన్నందుకు నన్ను దోషిగా గుర్తించారు. టీవీ అంపైర్ అడ్రియన్ హెూల్డ్‌స్టాక్‌తో నాకు తరచూ వాగ్వాదం జరుగుతోంది. ఇంగ్లండ్ సిరీస్ నుంచి అతడితో నేను విభేదిస్తున్నా. ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో కూడా కచ్చితత్వంతో కూడిన నిర్ణయాలు వెలువరించాలని అంపైర్‌ను కోరానంతే. కానీ అదే తప్పని అంటున్నారు’ అని సమీ మీడియా సమావేశంలో వెల్లడించాడు. బార్బడోస్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలిటెస్టులో ఐదుగురు విండీస్ బ్యాటర్లు వివాదాస్పదంగా ఔటయ్యారు. దాంతో, హెడ్‌కోచ్ సమీ టీవీ అంపైర్‌పై కోపం పట్టలేకపోయాడు. కెప్టెన్ రోస్టన్ ఛేజ్ సైతం తమపై పగబట్టినట్టుగా తప్పుడు నిర్ణయాలు ప్రకటిస్తున్నారని విమర్శలు గుప్పించాడు. అలెక్స్ క్యారీ అందుకున్న బంతి నేలకు తాకినా సరే ఔటిచ్చాడు థర్డ్ అంపైర్ హెూల్డ్‌స్టాక్. అంతేకాదు బంతి బ్యాట్‌కు తాకినట్టు స్పష్టంగా అల్ట్రా ఎడ్జ్‌తో తేలినప్పటికీ ఎల్బీగా ఔట్ ఇవ్వడంతో విండీస్ ఆటగాళ్లు ఇదెక్కడి అన్యాయం అని షాకయ్యారు. తొలి టెస్టులో ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటయ్యింది. అనంతరం ఆతిథ్య జట్టును 190కే కట్టడి చేసిన ఆసీస్.. బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(63)లు రాణించడంతో 310 రన్స్ కొట్టింది. అనంతరం ఛేదనలో వెస్టిండీస్‌ను జోష్ హేజిల్‌వుడ్ దెబ్బకొట్టాడు. ఐదు కీలక వికెట్లు తీసి ఆసీస్‌కు 159 పరుగుల విజయాన్ని అందించాడు.



# మంచు విష్ణు కన్నప్ప.. రెండు రోజుల్లో ఎన్ని కోట్లంటే?

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా థియేటర్లలోకి వచ్చిన కన్నప్ప బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. తొలి రోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. మొదటి రోజు రూ. 9.35 కోట్ల నికర వసూళ్లు సాధించింది. అయితే రెండో రోజు రూ.7 కోట్లకు పైగా రాబట్టినట్లు తెలుస్తోంది. దీంతో రెండు రోజుల్లో కలిపి ఇండియా వ్యాప్తంగా రూ. 16.35 కోట్ల నెట్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటించారు. కాగా.. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే జోరు కొనసాగితే విష్ణు మంచు కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కన్నప్ప నిలవనుంది. గతంలో మంచు విష్ణు చిత్రాలైన జిన్నా, మోసగాళ్లు సినిమాలకు చాలా తక్కువ వసూళ్లు వచ్చాయి. ఈ సినిమాలో ప్రభాస్ రుద్ర పాత్రలో మెప్పించగా.. మంచు విష్ణు తిన్నడు పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కనిపించింది. అంతేకాకుండా మోహన్ బాబు, అర్పిత్ రంకా, బ్రహ్మానందం, బ్రహ్మాజీ, శివ బాలాజీ, కౌశల్ మంద, రాహుల్ మాధవ్, దేవరాజ్, ముఖేష్ రిషి, రఘు బాబు, మధు కీలక పాత్రల్లో నటించారు.

# ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్



స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ –మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో టాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి

# ఓటీటీలో దూసుకెళ్తున్న తెలుగు క్రైమ్ డ్రామా!




చిన్న సినిమాలో ఓటీటీలో దూసుకెళ్తున్నాయి. థియేటర్స్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీలో మాత్ర సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. ఆ లిస్ట్‌లోకి ఇప్పుడు 23 మూవీ కూడా చేరింది. మల్లేశం'ఫేం రాజ్ రాచకొండ దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ డ్రామా మే 16న థియేటర్స్‌లో విడుదలై ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఇక రీసెంట్‌గా ఓటీటీలో విడుదలై మంచి వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఒకేసారి మూడు ఓటీటీల్లో ఈ చిత్రం ప్రీమియర్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్‌తో పాటు ఆహా, ఈటీవీ విన్‌లోనూ ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ట్రెండింగ్‌లో ఉంది. అలాగే ఆహాలో ట్రెండింగ్ అవుతున్న టాప్ 10 సినిమాలో టాప్ 2 ప్లేస్‌లో ఈ చిత్రం ఉంది. 23 విషయానికొస్తే..1991లో చిలకలూరిపేటలో జరిగిన బస్సు దహనం సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సాగర్(తేజ) ఓ పల్లెటూరిలో ఉంటాడు. లోన్ తీసుకుని ఇడ్లీ బండి పెట్టుకోవాలనేది కోరిక. కానీ అప్పు దొరకదు. పొగాకు కూలీ సుశీల(తన్మయి)ని ప్రేమిస్తుంటాడు. పెళ్లి కాకుండానే ఈమెకు ప్రెగ్నెన్సీ వస్తుంది. ఆమెని పెళ్లి చేసుకుని ప్రశాంతంగా జీవించాలంటే డబ్బు కావాలి. దీంతో తన ఫ్రెండ్ దాస్‌తో కలిసి బస్సు దోపిడీ చేయాలని అనుకుంటాడు. కానీ అది అమలు చేసే క్రమంలో ప్రయాణికులు తిరగబడతారు. అనుకోకుండా నిప్పంటుకుని 23 మంది సజీవ దహనం అయిపోతారు. తర్వాత ఏమైంది? కోర్టు ఏం తీర్పు ఇచ్చిందనేదే మిగతా స్టోరీ.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జోరు.. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పవన్ కళ్యాణ్!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' గబ్బర్‌సింగ్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుంటడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలకు విరామం ఇచ్చి సినిమాలను కంప్లీట్ చేస్తున్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ సినిమా షూటింగ్‌లను కంప్లీట్ చేసిన పవన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్‌ని కూడా పూర్తి చేస్తున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక అప్‌డేట్ వైరలవుతుంది. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



# ఫ్యాన్స్‌కు రష్మిక అదిరిపోయే ఆఫర్.. ఆ ఒక్కపని చేస్తే లుస్తానంటూ పోస్ట్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక.ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనను కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెబుతుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.